VISALAANDHRA Phone No. 75301 ఉదయం Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704488

సంపుటి 24 సంచిక 114 | విజయవాడ 30—7—74 మంగళవారం | 4 పేజీలు 18 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
సంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు.

భూపేష్‌తో అఫ్జల్ బేగ్ భేటి

న్యూఢిల్లీ, జులై 29

కాశ్మీరుస్టేటిస్టిక్ ఫ్రంట్ అధ్యక్షులు మీర్జా అఫ్జల్ బేగ్ ఈరోజు కమ్యూనిస్టుపార్టి నాయకులు శ్రీ భూపేష్ గుప్తాను కలుసుకొని రాష్ట్రంలోని పరిస్థితి, కేంద్రంతో తాము జరుపుతున్న చర్చల గురించి తెలియ చేశారు.

ఎరువుల ధరలలో ద్వంద్వవిధానం

శ్రీ షిండే తిరస్కృతి

న్యూఢిల్లీ, జులై 29

ఎరువులకు సంబంధించి సన్నకారు రైతులకు ఒక ధర, భూస్వాములకు ఒక ధర విధ్వంసాలన్న కమ్యూనిస్టు సభ్యులకు శ్రీ కె. యం. మదుకర్ సూచనను వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోకసభలో తిరస్కరించారు.

ఈ ద్వంద్వ విధానాన్ని అనులువరచడం చాలా కష్టం అని, పాలనాయంత్రాంగానికి సంబంధించి యిది పొసగదని మంత్రి అన్నారు

ఇటీవల ఎరువుల ధరను పెంచినందువల్ల వ్యవసాయ ఉత్పత్తికి దెబ్బ తగులుతుందా, ఏ మేరకు దెబ్బతగులుతుందని డాక్టర్ లక్ష్మీనారాయణ పాండే అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పుతూ ఈ దశలో అది చెప్పడం కష్టం అని అన్నారు

వ్యవసాయ ఉత్పత్తి అనేక అంశాలపై ఆధారపడి వుంటుంది వాటిలో ఒకటి ఎరువులు. వ్యవసాయ ఉత్పత్తిని, వ్యవసాయ పరికరాల ధరలమధ్య పూర్తి సమానత్వం వుండాలని చెప్పలేనని షిండే చెప్పారు.

రైతులు ప్రయోజనాలను రక్షించడం అన్నది ప్రభుత్వ వైఖరి మొత్తం ఆర్థిక పరిస్థితిని, ఉత్పత్తిదారుని, వినిమయదారుని ప్రయోజనాలను ప్రభుత్వం దృష్టిలో వుంచుకుంటుందని మంత్రి అన్నారు.

ఎరువుల ధరలు పెంచినందువల్ల వ్యవసాయ ధరలు పెరిగిపోవడం లేదా? పరోక్షంగా ప్రత్యేకంగా దారితీయడం లేదా? అని జి. విశ్వనాథన్ అడిగారు

ఎరువుల ధరలు హెచ్చించడం ప్రధానమైన మార్గంలేదని ఎరువులకు సబ్సిడీలు యిస్తే మరిన్ని యిబ్బందికరమైన సమస్యలు ఉత్పన్నమవుతాయని మంత్రి అన్నారు.

సన్నకారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల వల్ల ఆందోళన వెల్లడించిన సభ్యులను మంత్రి "మెచ్చు"కున్నారు. ఎరువులు పరపరాకు ఒకరకం రేషన్ కార్డులు యివ్వవలసిందిగా రాష్ట్రాలను కేంద్రం కోరిందని మంత్రి షిండే చెప్పారు వారికి రుణాలు యివ్వాలని అన్నారు.

మన ఊళ్లో కళ్ళేలేని సరుకులేదట కత్తి పట్టణం అని పేరు మారిస్తే ఎలావుంటుంది.

వనస్పతిపై కంట్రోలు తొలగించేది లేదు

లోకసభలో సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, జులై 29

వనస్పతిపై కంట్రోలు తొలగించేది లేదని సుబ్రహ్మణ్యం అనుకూల మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం చెప్పారు.

నేడు లోకసభలో శ్రీ యస్. అర్. జయసేన అనుబంధ ప్రశ్నకు మంత్రి పై విధంగా చెప్పారు వనస్పతిపైన కంట్రోలు తొలగిస్తే, అంతర్జాతీయ ముడినూనె మార్కెట్‌పైన దాడి జరుగుతుందనీ, వర్తకవాణిజ్యం, భాగ్యతైలాల ధరలు యింకా బాగా పెరిగిపోతాయనీ చెప్పారు

వనస్పతి ఉత్పత్తికి కొంత పరిమాణంలో భాగ్యతైలాలను దిగుమతి చేసుకునేందుకై ఒక కార్యక్రమం కలదనీ, కాని విదేశీ మారకం కొరతవల్ల, తగినంత ప్రమాణంలో భాగ్య తైలాలను దిగుమతి చేసుకోడం సాధ్యంకానీ శ్రీ యస్. కె. పి. పాత్రో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

దేశంలో వనస్పతి కొరత వుందనీ, ఉత్పత్తియిన దానిలో కొంత భాగం బ్లాక్ మార్కెట్‌లోకి పోతోందని శ్రీ తరుణ్‌గోగోయి తెలిపినప్రశ్నకు స్టేట్ మంత్రి శ్రీ పి. పి. పాత్రో అంగీకరించుకుంటూ చెప్పారు.

వనస్పతి బ్లాక్ మార్కెటును అరికట్టేందుకు ప్రభుత్వం సాధ్యమైనంత కృషి చేస్తోందని చెప్పారు.

దేశంలో నెలకు వనస్పతి 50 వేల టన్నులు డిమాండు వుండగా, జూన్‌లో 17,600 టన్నులుమాత్రమే ఉత్పత్తియైనదని యీ సంవత్సరం ఎప్రిల్‌లో 40 వేల టన్నులు మే నెలలో వేల టన్నులు ఉత్పత్తి అయిందని చెప్పారు.

వనస్పతి ఉత్పత్తి తగినంత గా కావాలంటే, రిఫైనరీలు ఆయిల్, వెజిటబుల్ బట్టర్‌పైన ధరల కంట్రోలు విధించాలని శ్రీ రఘునాథ్‌సింగ్ లాంటి బిటియా (కాం) సూచించారు. ఆ అంశాన్ని పరిశీలిస్తామని మౌర్యా చెప్పారు.

వనస్పతి కొరత తీర్చేందుకు, వనస్పతి ఫ్యాక్టరీలను ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోదని ప్రశ్నించగా, ప్రభుత్వ తరాల కాలంలో విధానానికి సంబంధించిన ప్రశ్నకు సమాధానం చెప్పడం సాధ్యంకాదని పాత్రో ప్రశ్నకు సుబ్రహ్మణ్యం సమాధానం చెప్పారు

ఫకృద్దీన్ బొంబాయి రాక

బొంబాయి జులై 29

రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ ఫకృద్దీన్ అలీఅహ్మద్ బెంగుళూరునుంచి నేడుబొంబాయి ఇక్కడకు వచ్చారు.

ఇక్కడి విమానాశ్రయంలో ఆయనకు ఘనస్వాగతమివ్వబడింది

ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ రఫీక్ జకారియా బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీ రజనీపటేల్, వి. పి. సి. అధ్యక్షులు శ్రీ పి. కె. సావంతోలు విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పారు

విమానాశ్రయంవద్ద చేరిన కాంగ్రెస్ వాలంటీర్లు "ఫకృద్దీన్ జిందాబాద్, ఇందిరాగాంధి జిందాబాద్" అని నినాదాలు ఇచ్చారు.

స్వరణ్‌సింగ్‌పై హక్కుల తీర్మానం

న్యూఢిల్లీ, జులై 29

అనుబంధ బడ్జెట్‌ను పార్లమెంటు చేతారవి విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌పై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన సభాహక్కుల తీర్మానంపై నేడు లోకసభలో స్పీకర్ శ్రీ జిల్లాన్ తన రూలింగ్‌ను వాయిదా వేశారు.

వారంరోజుల క్రితం ఉక్కు, సిమెంట్ వినియోగంపై ఆంక్షలు విధించాలని ప్రభుత్వం తలపెట్టిందని శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటించడంద్వారా అనుబంధ బడ్జెట్‌ను పార్లమెంటు చేతారవి 40 నిమిషాలపాటు శ్రీ స్వరణ్‌సింగ్‌పై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శ చేశాయి

ఇందుకు సంబంధించి తాను ప్రకటన చేయలేదని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు విలాస భవనాలకు ఉక్కు వినియోగంపై ఆంక్షలు విధించాలన్న ప్రభుత్వ వైఖరిని తాను పునరుద్ఘాటించడం మాత్రమే జరిగిందని ఆయనన్నారు

శ్రీయుతులు జ్యోతిర్మయిబసు (మార్క్సిస్టు) ఎస్. చెట్టియార్ (డి యం కె) యస్. యన్. మిశ్రా(సిం)తి పక్షనాయకులు తీర్మానాన్ని ప్రతిపాదించారు వారం రోజులక్రితం ఉక్కు, సిమెంట్ వినియోగంపై ప్రభుత్వం ఆంక్షలు విధించనున్నదని ప్రకటించటం, అనుబంధ బడ్జెట్‌ను బహిర్గతం చేయకపోవటం వారు విమర్శించారు.

పార్లమెంటు సభ్యుల బోర్డు డైరెక్టర్ జగజీవన్‌సింగ్‌పై వచ్చిన సభ హక్కుల తీర్మానం వంటిదే ఈ తీర్మానం కూడానని వారన్నారు.

జగజీవన్‌సింగ్‌పై వచ్చినతీర్మానాన్ని సభ హక్కుల కమిటీకి నివేదించబడింది.

గమనిక

ఇంటర్ పరీక్షా ఫలితాలు ~~31-7-74 న~~ తేదీ బుధవారం పత్రికలో ప్రచురింపబడును.

నంద్యాలలో సహకార చక్కెర మిల్లుకు లైసెన్సు జారీ

హైదరాబాద్, జులై 29

కర్నూలుజిల్లా నంద్యాలలో నంద్యాల కో ఆపరేటివ్ సుగర్స్ లిమిటెడ్ స్థాపనకు భారత ప్రభుత్వం లైసెన్సు జారీ చేసింది. ఈ ఫ్యాక్టరీలో రోజుకు 1250 టన్నుల చెరకు అడి, చక్కెర ఉత్పత్తి చేస్తారు.

దొంగనిల్వల వెలికితీత ఉద్యమం

రాష్ట్రాలను కేంద్రం కోరిందని లోకసభలో మంత్రి షిండే ప్రకటన

న్యూఢిల్లీ జులై 29

నిత్యవసర దినుసులకు ఆహార ధాన్యాలు అభ్యర్థమయ్యేందుకు వీలుగా దేశవ్యాపితంగా ఆహార ధాన్యాల దొంగనిల్వలను బయటకు లాగే ఉద్యమాన్ని నిర్వహించవలసిందిగా కేంద్రం రాష్ట్రాలను కోరిందని వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోకసభలో చెప్పారు.

దేశంలో ఆహారధాన్యాలు ఒకమోస్తరుగా అభ్యర్థమవుతున్నాయనీ అయితే దొంగ నిల్వలు కారణంగా కొరత ఎర్పడిందని మంత్రి చెప్పారు

ఇంధనపై గుప్తా, రామనాథ్ పాండే ప్రభృతుల ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పుతూ కొరత కాలంలో ఒక్క ఢిల్లీలో 1801 దాడులు జరిపారని అన్నారు.

ముందుగా పౌరసరఫరాల మంత్రితో సంప్రదించకుండా దొంగ నిల్వలపై దాడులు జరిపే అధికారం ఢిల్లీ పోలీసులకు అప్పగించవలసుకుంటుందని ఆయన చెప్పారు.

దాడులగురించే ముందే దొంగ నిల్వ దాడులకు సమాచారం అందచేశారన్న ఆరోపణలను ఆయన తిరస్కరించారు,

పరిశ్రమ బోర్డులో కార్మికులకు స్థానం

న్యూఢిల్లీ, జులై 29

పెట్రోలియం, రసాయనాలమంత్రిత్వశాఖ క్రింద గల అన్ని పరిశ్రమల డైరెక్టర్ బోర్డులలో యీ సంవత్సరం ఆఖరికి కార్మికుల ప్రతినిధులు నియమించవలసివారని పెట్రోలియం, రసాయనిక శాఖ మంత్రి శ్రీ డి. కె. బారువా చెప్పారు.

ప్రస్తుతం హిందుస్థాన్ యాంటీ బయోటిక్స్ లిమిటెడ్, హిందుస్థాన్ ఆర్గనిక్ కెమికల్స్ లిమిటెడ్ డైరెక్టర్ బోర్డులలో ప్రస్తుతం కార్మికుల ప్రతినిధులు వున్నారని చెప్పారు.

డైరెక్టర్లబోర్డులో కార్మికుల ప్రతినిధులను నియమించిన తర్వాత ఆ రెండు సంస్థలకు ఏ విధమైన కార్మిక వివాదాలు లేవని ఆయన చెప్పారు.

గత సంవత్సరం నవంబరు నుండి యీ సంవత్సరం జూన్ నెల వరకు 1973 జూన్‌తో అభరైన ఎనిమిది నెలలలో పోల్చినప్పుడు పెట్రోల్ వినియోగం 21.8 శాతానికి తగ్గిపోయింది

టూటికోరిన్‌లో హార్బరు

టూటికోరిన్ హార్బరులో ఈసంవత్సరం అక్టోబరు నాటికి ఒక బెర్తునకు ప్రారంభిస్తుందని, మిగిలిన మూడు బెర్తులను 1975 మార్చిలో పని ప్రారంభిస్తామని రవాణా మంత్రి చెప్పారు

1974 జులై 11 వ తేదీన యీ రేవు ప్రధాన రేవుగా ప్రకటించ బడింది.

నౌకా నిర్మాణ కేంద్రాలు

ఐదవ ప్రణాళికలో నౌకా నిర్మాణ కేంద్రాల స్థాపనకు, విదేశీ వర్తకాన్ని నాలుగు ప్రత్యామ్నాయ స్థలాలు చూపించి, ప్రాథమిక ప్రాజెక్టు నివేదికలు తయారు చెయ్యవలసిందిగా ప్రభుత్వం కోరిందని కేంద్ర నౌకా రవాణామంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ చెప్పారు నాలుగు ప్రత్యామ్నాయ స్థలాలలోను రెండు స్థలాలు ఎంపిక చెయ్యబడతాయని కూడా మంత్రి చెప్పారు

జపాన్ టాంకర్లు

భారత నౌకా రవాణా కార్పొరేషన్ ఒక జపాన్ కంపెనీపద్ద ఒక్కొక్కటి రు. 13.85 కోట్లు చొప్పున నాలుగు టాంకర్లు అరిదు చేసినట్లు నౌకా రవాణా డిప్యూటీమంత్రి శ్రీ ప్రణాబ్ ముఖర్జీ చెప్పారు.

మరి కొన్ని టాంకర్లను జపాన్ కంపెనీ నిర్మిస్తోందనీ, ఒక్కొక్క టాంకరుకు మొత్తంఖరీదు రు. 18 కోట్లనుచెల్లించడం జరిగిందనీ, 1975 జులై సెప్టెంబరులలో దిలివరీ చేస్తుందనీ చెప్పారు.

నౌకల కొనుగోలు

గత మూడు సంవత్సరాలలో పలు దేశాల నుండి భారతదేశం 50 నౌకలను కొనుగోలు చేసిందని నౌకా రవాణా శాఖడిప్యూటీమంత్రి శ్రీ ప్రణాబ్ ముఖర్జీ చెప్పారు

త్రిదిబ్ చౌధరి నామినేషన్

న్యూఢిల్లీ, జులై 29

పతిపక్షాల అభ్యర్థి శ్రీ త్రిదిబ్‌కుమార్ రాయ్ చౌధరి నేడు రాష్ట్రపతి ఎన్నికలకు తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ వి. యస్. బెహర్జీ ముందు ఆయన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు

శ్రీయుతులు సమర్ ముఖర్జీ, జ్యోతిర్మయిబసు, విరేన్ మోష్ (మార్క్సిస్టులు), ఎస్. ఎన్. మిశ్రా, మహావీర్ త్యాగి, వీరేంద్ర పాటిల్, మొరార్జీదేశాయ్ (సిండికేట్), వీరమోడి (స్వ) ఎస్. జి. గోరే (ఎస్.పి.) రాదిరాయ్ (ఎస్ ఎస్ పి), సురేంద్ర మహంతి (ప్రగతి పార్టీ) జగన్నాథరావు జోషి ఎస్ కె అడ్వాని, (జనసంఘ్) శివ కుమారశాస్త్రి (డి కె డి) ఆయన పేరును ప్రతిపాదించారు

శ్రీయుతులు హెచ్ ఎమ్ పటేల్, లోక్‌నాథ్‌మిశ్రా, కె పి సింగ్‌దేవ్, రామకన్వార్ (స్వతంత్ర) శ్రీ కరణ్ నాయర్ (ఆర్. ఎస్. పి) దిగ్విజయ్ నారాయణ్‌సింగ్(సిండి) మద్దుదండావతే (ఎస్ పి) రామధన్‌దబదే లక్ష్మీనారాయణపాండే (జనసంఘ్, కామ్‌లాల్ యాదవ్ (డి కె. డి.) లు ప్రతిపాదనను బలపరచారు

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ కూడా నామినేషన్ దాఖలుచేసిన విషయం పాఠకులకు తెలిసిందే.

నామినేషన్ల దాఖలుకు ఆఖరు గడువు ఈనెల 30 వ తేదీ, స్క్రూటినీ 31, పోలింగ్ ఆగస్టు 17

నూకల రామచంద్రారెడ్డికి శాసనసభ జోహార్లు

హైదరాబాద్ జులై 29

గత శనివారంనాడు మరణించిన రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి మృతివల్ల సంతాప తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే నేడు శాసనసభ వాయిదా వడింది.

సంతాప తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రతిపాదించారు

"గత 25 సంవత్సరాలుగా రాష్ట్ర రాజకీయాలలో శ్రీ రామచంద్రారెడ్డి ప్రముఖపాత్ర వహించారు. రాష్ట్ర సమగ్రతా పరిరక్షణకు మనమంతా కృషి చేస్తున్న ఈ తరుణంలో ఆయన మరణించడం దురదృష్టకరం" అని తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలను అన్ని పక్షాల సభ్యులు కొనియాడారు.

సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో పూర్తిగా ఏకీభవిస్తూ స్పీకర్ శ్రీ రంగారెడ్డి, శ్రీ రామచంద్రారెడ్డి మరణించిన వ్యక్తి అని అన్నారు

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ మాట్లాడుతూ వేర్పాటువాదం వేరు రేగి రాజకీయ సంక్షోభం ఏర్పడి ఆంధ్రప్రదేశ్ అస్తవ్యస్త పరిస్థితిలో వున్న సమయంలో రాష్ట్రంలో సమైక్యతా పరిరక్షణలో శ్రీ రామచంద్రారెడ్డి ప్రముఖపాత్ర వహించారన్నారు

ఇంకా అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన 68మంది సభ్యులు శ్రీ రామచంద్రారెడ్డికి శ్రద్ధాంజలి ఘటించారు.

రచయితలకు సాహిత్య తరగతులు

హైదరాబాద్, జులై 9

హైదరాబాద్ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యాన రచయితలకు నిన్న ఆదివారం సాహిత్య తరగతులు ప్రారంభమయ్యాయి.

ప్రతి ఆదివారం సాయంత్రం అ.ర.సం కార్యాలయంలో యీ తరగతులు జరుగుతాయి. అ. ర. సం. రాష్ట్ర కార్యవర్గ నిర్ణయానుసారం యీ తరగతులు ప్రారంభించబడ్డాయి.

నిన్న "ప్రాచీన సాహిత్యంపట్ల అవగాహన" అదే అంశంపై ప్రముఖభాషా శాస్త్రవేత్త డాక్టర్ బూదరాజు రాధాకృష్ణ మాట్లాడారు. అనంతరం జరిగిన చర్చలో విద్యార్థులు పాల్గొన్నారు. త్రిశ్రీ 11 వ శతాబ్దం వరకు తెలుగు సాహిత్యంపై దా॥ రాధాకృష్ణ వివరించారు.

ఆ తర్వాత కాలంలో సాహిత్యంపై చర్చ ఆదివారం పాఠం కొనసాగుతుంది

పాఠశాల ప్రారంభంలో ప్రముఖ ప్రగతి పత్రికేయులు, సాహిత్య విమర్శకులు శ్రీ పుట్టపాక నరసింహాచార్యులు, కవయిత్రి సంగరాజు లింగమూర్తి మృతికి సంతాప ప్రకటిస్తూ రెండు నిముషాలపాటు మౌనం పాటించారు.

రైల్వే ఉద్యోగులు పారిశ్రామిక కార్మికులన్న

కలకత్తా హైకోర్టు తీర్పుపై పరిశీలన

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జులై 29 రవి యస్. యమ్. రాహా అడిగారు.

రైల్వే ఉద్యోగులు పారిశ్రామిక కార్మికులు అని కలకత్తా హైకోర్టు యిచ్చిన తీర్పును రైల్వే మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నది

ఈ విషయాన్ని నేడు రాజ్యసభలో రైల్వేశాఖ డిప్యూటిమంత్రి మహమ్మద్ షఫీఖురేషి చెప్పారు.

ఈ తీర్పు దృష్ట్యా రైల్వేకార్మికులు బోనస్‌కు అర్హులుగాదా అని విరేన్ మోష్ అడుగగా మంత్రి పై విషయం చెప్పారు

జీవనానికి అనుగుణ్యంగా నడుచుకొనే దానికి రైల్వేశాఖ ప్రయత్నాలు చేస్తున్నదని అంతకుముందు సభ్యులకు చెప్పారు. రైల్వేశాఖ వేతనాల చెల్లింపు పద్ధతిని మెరుగుపరిస్తున్నదని సభ్యులు పేర్కొన్నారు చేశారు.

ఏవైనా లోపాలు, పొంతనిక వరమైన పొరపాట్లు జరిగితే వాటిని సకాలంలో సరిదిద్దుతున్నామని మంత్రి అన్నారు.

సమ్మె ముందు కాలానికి రైల్వే ఉద్యోగుల ఎరన్డ్ వేతనాలను ఎలా తిరస్కరిస్తున్నామో అదే విధంగా సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు సంబంధించి కలకత్తా హైకోర్టు యిచ్చిన తీర్పు ఏ విధంగా అమలు చేయకపోతే వేతనాలు విధించడమే"నని మంత్రి అన్నారు

"సమ్మె ముందుకాలానికి సంబంధించి ఎవరికైనా నష్టం వస్తుకపోతే దాన్ని సరిచేస్తాం" అని ఖురేషీ అన్నారు.

కలకత్తా భూగర్భ రైల్వే ప్రాజెక్టు

1979 నాటికి కలకత్తా భూగర్భ రైల్వే ప్రాజెక్టు పూర్తి అవుతుందని ఖురేషి రాజ్యసభలో చెప్పారు.

ఢిల్లీ, బొంబాయి భూగర్భ రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన విషయాలను పరిశీలించడం జరుగుతున్నదని కలకత్తా ప్రాజెక్టుకు సంబంధించి రైల్వే అధికారులకు శిక్షణ యివ్వడంకొరకై సోవియట్ యూనియన్, హంగరీ, జపాన్ సంప్రదించడం జరిగిందని అన్నారు.

పోలీసు స్టేషన్‌పై సాయుధుల దాడి

ధార్వా, జులై 29

200 మంది సాయుధులు నిల్లెట్ జిల్లాలోని దరంపాషా పోలీసుస్టేషనుపై శనివారం రాత్రి దాడిచేసి ఆయుధాలు దోచుకుపోయినట్లు నేతిక్కడకు ఆలస్యంగా అందిన సమాచారంబట్టి తెలిసింది

ఆ రాత్రి భారీ వర్షం పడటాన్ని అవకాశంగా చూసి వారు దాడి చేసినట్లు తెలుస్తోంది. ఒక కానిస్టేబుల్ గాయపడాడు.

రాజ్యసభ ప్రశ్నోత్తరాలు

సబ్సిడీల ధరలు మళ్లీ పెరిగే ప్రమాదం

న్యూఢిల్లీ, జులై 29

నూనె ధరలు పెరిగిన దృష్ట్యా సబ్సిడీ ధరలుకూడా పెంచవలసిందిగా కోరుతూ ఇండియన్ సోప్ అండ్ టాయిలెట్రీస్ మేకర్స్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తిని కేంద్రం పరిశీలిస్తున్నది.

పెట్రోలియం, కెమికల్స్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో పై విషయం వెల్లడించారు

మొత్తం సబ్సిడీ ఉత్పత్తిలో సగానికి పైగా యుపి, బిహార్ రాష్ట్రాలలో అయిపోవుతున్నాయి, వాటి ధరలపై కంట్రోలు లేదని తెలిపారు.

శ్రీలంకలో ఎరువుల ఫ్యాక్టరీనిర్మాణంలో సహాయం అందచేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించిందని మరో సభ్యుని ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు.

నూనెపిండి కర్మాగారం

బొంబాయిలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు చెందిన నూనెపిండి కర్మాగారాన్ని విస్తరించే ప్రతిపాదన ఏదీ ప్రస్తుతానికి లేదని శ్రీ షానవాజ్‌ఖాన్ చెప్పారు.

లాయర్ల ఫీజుపై పరిమితికి తరస్కృతి

లాయర్ల ఫీజులపై పరిమితి విధించాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా చేసిన సూచనను న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే నేడు తిరస్కరించారు.

అయితే ఎక్కువ కేసులు కొట్టివేసిన లాయర్లకు మాత్రమే పరిమితం కావాలన్న ఆయన సూచనలో మంత్రి అంగీకరించారు.

ప్రధాన కేసులకు సంబంధించినంత వరకు ప్రతిభగల లాయర్లనే ఎంపిక చేసుకుంటారని తెల్పారు.

అధిక ధరలకు వ్యతిరేకంగా మహిళల పోరాటం

న్యూఢిల్లీ, జులై 29

అధిక ధరలు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటం ప్రారంభించడానికి భారత మహిళా జాతీయ సమాఖ్య కార్యవర్గం నేడిక్కడ నిర్ణయించింది.

పోరాట కార్యక్రమంలో భాగంగా గోదుమలు, బియ్యం, ముతకధాన్యాలు, ఎండదార, భాగ్యతైలాలు కిరోసిన్ స్టాండర్డ్ వస్త్రాలు, అగ్గిపెట్టెలు, అత్యవసరమయిన వ్యాపారాన్ని ప్రభుత్వం జాతీయంచేయాలని డిమాండ్ చేస్తూ దేశమంతటా సభలు, సమావేశాలు జరుపుతారు.

రెండవదశలో అంటే సెప్టెంబరు రెండవ వారంలో మహిళాసమాఖ్య కార్యకర్తలు దొంగనిల్వల వెలికితీత కార్యక్రమంలో పాల్గొంటారని సమాఖ్య కార్యవర్గ ప్రతినిధి వెల్లడించారు.

నూనెపిండి కర్మాగారం

బొంబాయిలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్‌కు చెందిన నూనెపిండి కర్మాగారాన్ని విస్తరించే ప్రతిపాదన ఏదీ ప్రస్తుతానికి లేదని శ్రీ షానవాజ్‌ఖాన్ వెల్లడించారు.

లాయర్ల ఫీజుపై పరిమితికి తరస్కృతి

లాయర్ల ఫీజులపై పరిమితి విధించాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా చేసిన సూచనను న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే నేడు తిరస్కరించారు.

అయితే ఎక్కువ కేసులు కొట్టివేసిన లాయర్లకు మాత్రమే పరిమితం కావాలన్న ఆయన సూచనలో మంత్రి అంగీకరించారు.

ప్రధాన కేసులకు సంబంధించినంత వరకు ప్రతిభగల లాయర్లనే ఎంపిక చేసుకుంటారని తెల్పారు.

సైప్రస్‌నుండి విదేశీ సైన్యాలు వైదొలగాలి

భద్రతాసంఘంలో సోవియట్ డిమాండ్

ఐక్యరాజ్యసమితి, జులై 29

సైప్రస్‌నుండి అన్ని విదేశీ సైన్యాలు ఉపసంహరించుకోవాలని సోవియట్ యూనియన్ నేడు భద్రతా సంఘంలో డిమాండ్ చేసింది

ఆవిధంగా చేయనిపక్షంలో సైప్రస్ దీవి శాశ్వత సంక్షుభిత గడ్డగా మిగిలిపోతుందని సోవియట్ హెచ్చరించింది

జెనీవాలో జరుగుతున్న సైప్రస్ శాంతి చర్చల ఫలితాలు వచ్చేవరకుభద్రతాసంఘం సమావేశాన్ని వాయిదా వేయాలని వేడు.

నిన్నటి సమావేశంలో సోవియట్ ప్రతినిధి ప్రసంగిస్తూ ఐక్యరాజ్యసమితి తీర్మానాలను అమలుపరచ వలసికాలం సైప్రస్‌లో పరిస్థితి ప్రమాదానికి శాశ్వత ప్రమాదంగా వుండుందని చెప్పారు

జెనీవా చర్చల్లో టర్కీ అమోఘమయిన కాని డిమాండు పెడుతున్నందున సమావేశం జరగాలని గ్రీస్ కూడ కోరింది.

అధ్యక్షులు మకారియోస్ నాయకత్వానగల పట్టుబడ్డమైన ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలని సోవియట్ కోరింది.

టర్కీ జవాబుకై నిరీక్షణ

సైప్రస్ శాంతి సమావేశం టర్కీ నుండి జవాబుకై నిరీక్షిస్తున్నదని, యీ సమాధానం అనుకూలంగా వుంటే వెంటనే సైప్రస్ కాల్పుల విరమణను పటిష్టం చేసే ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని గ్రీస్ విదేశాంగ మంత్రి జార్జి మావ్రోస్ యారోజు ఉదయం జెనీవాలో ప్రకటించారు

న్యూస్‌ప్రింట్ నౌక కొచ్చిన్ రేవు రాక

కొచ్చిన్, జులై 29

520 టన్నులు న్యూస్‌ప్రింట్ ఉన్న నౌక ఒకటి అమెరికానుంచి నేడు కొచ్చిన్ రేవు చేరుకుంది.

రాజ్యసభకు ఇరువురు కాంగ్రెస్ సభ్యులు ఎన్నిక

హర్యానా నుంచి

చండీఘర్, జులై 29

హర్యానా శాసన సభ నుంచి నేడు ఇరువురు కాంగ్రెస్ సభ్యులు రాజ్యసభకు ఎన్నికయ్యారు

ఎన్నికైన కాంగ్రెస్‌సభ్యుల పేర్లు సుల్తాన్‌సింగ్, ప్రభుసింగ్.

వీరికి వరుసగా 31.33 ఓట్లు రాగా వీరితో పోటీచేసిన టి. కె. డి. సభ్యునికి 8 ఓట్లు వచ్చాయి

లారీప్రమాదంలో ఏడుగురి మృతి

మహబూబ్‌నగర్ జిల్లా ఈగలపెంటవద్ద

హైదరాబాద్, జులై 29 తీసుకెళ్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది.

నిన్న సాయంత్రం 3.45 గంటల ప్రాంతంలో ఈగల పెంటవద్ద జరిగిన లారీ ప్రమాదంలో ఏడుగురు మరణించారు.

మహబూబ్‌నగర్ జిల్లాలోని ఈగల పెంటనుంచి మన్నూర్ వెళుతున్న లారీ అదుపు తప్పి ఢీకొని బోల్తా పడింది.

డ్రైవర్, క్లీనర్ కాక మొత్తం 20 మంది లారీలో ప్రయాణం చేస్తున్నారు.

ప్రమాదం సంభవించగా అయిదుగురు అక్కడికక్కడే మరణించారు, మరో ఇద్దరు ఆస్పత్రిలో మరణించారు.

మరణించినవారిలో ముగ్గురు స్త్రీలు, ఒక పసిపాప ఉన్నారు. 24 మందికి గాయాలు తగిలాయి. డ్రైవరేను పోలీసు కస్టడీకి తీసుకున్నారు.

ఆ లారీ శ్రీశైలం ప్రాజెక్టుకు ఇసుక తరలిస్తోంది. ఇసుక లారీ మన్నూర్ నుండి ఈగల పెంటకు వస్తోంది. ఈ ఘోర ప్రమాదం జరిగింది.

మెక్సికో గోధుమ ధరల పెరుగుదల

న్యూఢిల్లీ, జులై 29

ఈ సంవత్సరం జూన్ 15 వ తేదీనాటికి కర్షకుల రాష్ట్రంలో మెక్సికో గోధుమల ధర క్వింటాల్‌కు రు. 240 లకు పెరిగిందనీ, ఢిల్లీలో రు. 150 లు మాత్రం వుందనీ వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే చెప్పారు.

ఇతర రాష్ట్రాలలో గోధుమల క్వింటాలు ధర రు. 150 కంటె కొంచెం ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు.

దీపావళి జూన్ 15 వ తేదీకి క్వింటాలు రు. 185 లు, మహారాష్ట్రలో రు. 175 లు, మధ్యప్రదేశ్‌లో గోధుమం బోకు రు. 185 . రు. 190 ల మధ్య వుంది.

ప్రముఖ బట్టల వ్యాపారస్తులు

దేవిబాయమార్కెట్ చీఫ్ బట్టలకొట్టు, ఛాంబర్ స్ట్రీట్

రాజమండ్రి. ఫోన్: 997.1181

శ్రీ రొబ్బి మహాలక్ష్మి (75 సం)గారు

భార్య, 5

విశాలాంధ్ర

1974 జులై 30 మంగళవారం

నక్సలైట్ ఖైదీలు

రాష్ట్రంలోని వివిధ జైళ్ళలో ప్రస్తుతం విచారణలో 844 మంది నక్సలైట్ ఖైదీలున్నారు. 80 మందికి ఇదివరకే శిక్షలు విధించబడినాయి. వీరుగాక ఇంకా అసలు ఛార్జిషీటులు కూడా లేకుండా, వందలకొలది నక్సలైట్లు జైళ్ళలో నిర్బంధించబడి ఉన్నారు.

శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు యిచ్చిన సమాధానంలో ఛార్జిషీటుకూడా పెట్టకుండా ఎన్ని సంవత్సరాల నుండి ఎంతమంది నక్సలైట్లు నిర్బంధించబడి వున్నదీ తెలుపలేదు. ఆ విషయం తెలిపివుంటే ప్రభుత్వం నక్సలైట్ ఖైదీలవట్ల, అయన చెప్పినట్లు మానవతా దృక్పథంతో వ్యవహరించుతూందో - "అమానుష"దృక్పథంతో వ్యవహరించుతూందో బహిర్గతం కాబడేది.

వాస్తవం ఏమంటే సంవత్సరాల తరబడి, ఎట్టి ఆరోపణలు చేయబడకుండా, కేవలం అనుమానంతో అనేకమంది అతి దారుణమైన జైలు జీవితం అనుభవిస్తున్నారు.

వీరు నిర్దోషులని ఆ తరువాత ఒకవేళ తీర్పు చెప్పినప్పటికీ అనుభవించే శిక్ష ఏదో ముందుగా వారిపై అమలుజరుపడమే యిప్పుడు జరుగుతూంది. ఇది పూర్తిగా న్యాయ విరుద్ధమైన విషయం. కేసులు పెట్టి విచారించడమో వెంటనే వారిని విడుదల చేయడమో జరగాలని ఎన్నిసార్లు లోపల నక్సలైట్ ఖైదీలు, బైట ప్రజాతంత్ర వాదులు కోరినప్పటికీ ప్రభుత్వం పెడచెవి పెట్టడం పూర్తిగా గర్హించదగిన విషయం.

నక్సలైట్ ఖైదీలని వీరిని ఒక ప్రక్కన అంటూనే వీరిని రాజకీయ ఖైదీలుగా పరిగణించబోమని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అంటున్నారు. ఒప్పరిస్టులను రాజకీయ ఖైదీలుగా పరిగణించబోమని బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలకులు మనస్వాతంత్ర్య పోరాట కాలంలో దేశభక్తులపట్ల అవమానకరంగా ప్రవర్తించారు. జతిన్ దాసువంటి మహాయోధుల ఆత్మార్పణతో బ్రిటిష్ ప్రభుత్వంకూడా లొంగిరాక తప్పలేదు.

నేటి దోపిడీ వ్యవస్థమీద అంతిమ్య విధిలో వ్యక్తిగత హింసావాదాన్నే విప్లవ మార్గంగా పొరబడిన నక్సలైట్‌లను వారు కొన్ని హింసా చర్యలకు దిగినప్పటికీ వారి దేశభక్తిని శంకించడం, వారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించబోమని చెప్పడం స్వాతంత్రోద్యమ చరిత్ర జ్ఞాన శూన్యతను మాత్రమే తెలియ జేస్తుంది.

నక్సలైట్ ఖైదీలలో వార్తలు చేరవేశారనే ఆరోపణ క్రింద ముక్కు పచ్చలారని పదిహేన్నేండ్ల బాలుడుకూడా ఉన్నారు. ఆహారం యిచ్చారనో, ఆశ్రయం యిచ్చారనో జైళ్ళలో నిర్బంధించబడిన 20-35 యేళ్ళ వయస్సుగల పలువురు మహిళలున్నారు. ఇట్టి వారిని కాల నిర్ణయం లేకుండా జైళ్ళలో నిర్బంధించి ఉంచడం బ్రిటిష్ సామ్రాజ్యవాద ముష్కరత్వాన్ని మాత్రమే జ్ఞప్తికి తెస్తూంది.

నక్సలైట్లను మామూలు నేరస్తులుగా పరిగణించడం, వారిపట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం వారి రాజకీయ పోరాటం అవగాహనను సరిదిద్దే మార్గం ఎన్నటికీ కాదు.

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత నక్సలైట్ ఖైదీలలో పలువురు తమ అభిప్రాయాలను మార్చుకున్నారు. సూర్యుకొన్నట్లు బహిరంగ ప్రకటనలుకూడా చేశారు. సంఘటిత పరచి ఉద్యమాలు తప్పితే వ్యక్తిగత హింసావాదం సామాజిక విప్లవానికి అడ్డదారికాదని గహించిన వారున్నారు. ఇట్టి వారిని యింకా జైళ్ళలో నిర్బంధించి ఉంచడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు.

నక్సలైట్ ఖైదీలలో కుష్ఠు, క్షయ, కాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులున్నవారున్నారు. ఇట్టి వారిని విడుదల చేయకుండా జైళ్ళలోనే ఉంచడం కన్నా అమానుషత్వం మరొకటి లేదు.

నక్సలైట్ ఖైదీలపట్ల ముఖ్యమంత్రి ప్రదర్శిస్తున్న వైఖరి మార్చుకొని వారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించడం అవసరం. ఛార్జిషీట్లు యింతవరకు పెట్టని వారిని, బాలురను, స్త్రీలను వెంటనే విడుదల చేయడం ఉగ్రవాద సిద్ధాంతాల నిష్ప్రయోజనాన్ని గ్రహించిన వారిని షరతు విడుదల చేయడం ప్రభుత్వ కనీస ధర్మం.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్‌లో విభేదాలు తీవ్రం

కలకత్తా, జులై 28

కొత్త ప్రస్తుత ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గాన్ని రద్దుచేసి దాని స్థానంలో అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయాలని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కమిటీలో ఒక వర్గానికి చెందిన నాయకులు చేసిన డిమాండ్ చేయడంతో ఆ పార్టీలో విభేదాలు తీవ్రతరమయ్యాయి.

రాష్ట్రపతి ఎన్నికలు ముగిసాక అన్ని జిల్లాలో తిరుగుబాటుగ్రూపు నాయకులు ఒక చోట సమావేశమై తమ కార్యక్రమాలను సమన్వయించిన విధ్వంసాలు తీసుకుపోవాలని తీర్మానించారని తెలిసింది.

కార్యవర్గం రద్దు డిమాండ్‌ను అధిష్టాన వర్గం అంగీకరించకపోతే అన్ని స్థాయిల్లోనూ పోటీ అభ్యర్థులను ప్రోత్సహిస్తామని ఆ వర్గం తెలిపారు.

ఇది బహిరంగ రూపంలో ఉత్తర, దక్షిణ, ఉత్తర కలకత్తాజిల్లా కాంగ్రెస్ కమిటీలను పోటీ అభ్యర్థులు పెట్టారని యు. ఎన్. ఐ. విభేదాలు తెలుపుతున్నాడు.

ఉత్తర కలకత్తా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి సత్యజిత్ దుయం అలియాస్ ఫిలేటు తిన్నారని తిరుగుబాటు వర్గ నాయకులు సహకరించకపోవడంతో రాష్ట్ర కాంగ్రెస్‌లో విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి.

కార్యవర్గం రద్దు డిమాండ్‌ను అధిష్టాన వర్గం అంగీకరించకపోతే అన్ని స్థాయిల్లోనూ పోటీ అభ్యర్థులను ప్రోత్సహిస్తామని ఆ వర్గం తెలిపింది.

జెనీవా చర్చల్లో సైప్రస్ ప్రభుత్వం పాల్గొనాలి

సోవియట్ యూనియన్ డిమాండ్

మాస్కో, జులై 28

జెనీవా శాంతిచర్చలలో టర్కీ, గ్రీస్, బ్రిటన్‌తోపాటు అధికారంనుండి తొలగింపబడిన ఆర్చిబిషప్ మకారియోస్ నాయకత్వాన గల సైప్రస్ ప్రభుత్వం పాల్గొనాలని సోవియట్ యూనియన్ వేడుకోవాలని డిమాండ్ చేసింది.

తమ సమస్యలను తామే పరిష్కరించుకొనే హక్కు సైప్రస్ ప్రజలకు వుండాలని సోవియట్ నాయకత్వం ఒక ప్రకటనలో ప్రకటించింది. ఈ అభిప్రాయం దిశగా, ఆర్చిబిషప్ మకారియోస్ ప్రాతినిధ్యం వహిస్తున్న సైప్రస్ పక్షాన్ని సైప్రస్ ప్రజలు, సైప్రస్ సమస్యపై బ్రిటన్, గ్రీస్, టర్కీల మధ్య జరుగుతున్న చర్చలతోపాటు అన్ని అంతర్జాతీయ చర్చలలో పాల్గొనాలని స్పష్టీకరించింది.

సైప్రస్‌లో ప్రస్తుత పరిస్థితి కొనసాగటాన్ని ఇక ఎమ్మాత్రం సహించడం సాధ్యం కాదని సైప్రస్‌లోని అన్ని విదేశ సైన్యాలను వెంటనే ఉపసంహరించాలని సోవియట్ ప్రభుత్వ ప్రకటన డిమాండ్ చేసింది.

మాస్కోలో సోవియట్ ప్రతినిధి

జెనీవాలో జరుగుతున్న శాంతి సంప్రదింపుల సందర్భంగా ఆవసరమైతే చర్చలకు అందుబాటులో వుండే నిమిత్తం తమ ప్రతినిధిని జెనీవా పంపనున్నట్లు సోవియట్ యూనియన్ గ్రీస్, టర్కీ ప్రభుత్వాలకు తెలియజేసింది.

శ్రీనూకలకు శతాంజలి

హైదరాబాద్, జులై 28

నిన్న మరణించిన రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డికి నివాళి అర్పించడం జరిగిన బహిరంగసభలో పలువురు ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించారు.

ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ ఈ బహిరంగ సభను ఏర్పాటు చేసింది.

పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వి. వెంకటనారాయణ, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర హోమ్‌శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, తెలంగాణా నాయకులు శ్రీ యం. చెన్నారెడ్డి, ఆచార్య జయశంకర్ శ్రీ పి. సంగారెడ్డి, శాసన మండలి అధ్యక్షులు శ్రీ యస్. వెంకటసుబ్బయ్య, నలుపురు లెజిస్లేచర్ మాజీ మంత్రులు రెడ్డి నేతలను ప్రస్తుతించారు.

బి. కె. డి. రదుపై నిర్ణయం వాయిదా

లక్నో, జులై 28

భారతీయ లోక్‌దళ్ బి. కె. డి. విలీనంపై సెప్టెంబరులో జరుగనున్న జాతీయ సదస్సు ఒక నిర్ణయం చేసేదాకా బి. కె. డి. రద్దును వాయిదా వేయాలని తరణ్‌సింగ్ నాయకత్వానగల బి. కె. డి. నిర్ణయించింది.

బి. కె. డి. అధ్యక్షులు శ్రీ తరణ్‌సింగ్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "భారతీయ లోక్‌దళ్ ఎర్పాటుకు" ఆగస్టు 14 న లాంఛనప్రాయంగా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. అలాంటి విధాన ప్రకటనను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తామని అన్నాడు.

నిన్న యిక్కడ సమావేశమైన బి. కె. డి. కార్యవర్గం భారతీయలోక్‌దళ్ విధాన ప్రకటనను కొన్ని సవరణలతో ఆమోదించింది.

హరియానా, పంజాబ్‌లలో పార్టీ శాఖలు ఏర్పడినందున భారతీయ లోక్‌దళ్‌లో బి. కె. డి. విలీనంపై నిర్ణయాన్ని తాజాదా వేయాలని శ్రీ తరణ్‌సింగ్ తెలియజేశారు.

కొత్త పార్టీని ఎర్పాటుచేయాలని ఏడు పార్టీల నాయకులు తీసుకున్న నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని అన్నారు. ఏడు పార్టీల నాయకులు ఆగస్టు 26 న ఢిల్లీలో సమావేశమై కాబోయే రాజకీయ పరిస్థితిని చర్చిస్తారని అన్నారు.

పాక్-చైనా వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, జులై 28

పాకిస్తాన్, చైనాల మధ్య వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశాయని పాక్ రేడియో తెలియజేసింది.

నిన్న పెకింగ్‌లో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అయితే ఒప్పందం ఎవరాలు పాక్ రేడియో తెలియజేయలేదు.

ఇదాన్ సాయానికి విజ్ఞప్తి

అయితే శ్రీ అలీభుట్టో పాకిస్తాన్ ఇదాన్‌ను కోరిందని రేడియో తెలియజేసింది. ఈ విషయంపై ఇదాన్ అధికారులతో చర్చలు జరిపేందుకు పాక్ అటామిక్ ఎనర్జీ కమిషన్ అధ్యక్షులు డాక్టర్ మునీర్‌ఖాన్ పారిస్ వెళుతున్నారని తెలిసింది.

ఫక్రుద్దీన్‌తో కామరాజ్ భేటీ

మద్రాసు, జులై 28

రాష్ట్రపతి ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమ్మద్‌కు నిండికోరి నాయకులు శ్రీ కె. కామరాజ్ నేటి రాత్రి కలుసుకొని చర్చలు జరిపారు.

అన్నా డి. యం. కె. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. జి. రామచంద్రన్, డి. యం. కె. పార్టీ నాయకులు నటుడు శ్రీ యస్. యం. ముత్తుస్వామి, డి. ఎస్. పి. కె. మున్నేటి కజగం అధ్యక్షులు శ్రీ వి. వి. వరదరాజన్, "తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ" నాయకులు శ్రీ మనలి కందస్వామి ప్రభృతులుకూడా ఫక్రుద్దీన్‌కు మద్దతు ఇస్తున్నారు.

65 సంవత్సరాల వందుసలి హత్య

విజయవాడ జులై 27

దాదాపు 65 సంవత్సరాల ముదుసలిని స్థానిక దుర్గాపురంలో గతరాత్రి హత్య చేశారు.

శ్రీమతి వారణాసి అన్నపూర్ణమ్మ అనే 65 సంవత్సరాల స్త్రీ తన స్వగృహంలో ఒంటరిగా వుండగా గుర్తుతెలియని వ్యక్తులు గత రాత్రి 9, 10 గంటల సమయంలో ప్రవేశించి హత్య చేశారని భావించబడుతున్నది. ఆమె వంటిమీదవున్న బ్రేసులు లాగివేసి కాళ్ళు, చేతులు కట్టివేసి, నోట్లో గుడ్డ కుక్కారు. ఆమె ఎనిక మృతదేహం ప్రక్కనే వున్నది. ఊపిరాడక మృతి చెందివుండవచ్చని అనుమానించడమైనది.

ఇంట్లో రేడియో, ఫ్యాన్ అలాగే వున్నాయి. ఆమె వద్ద బంగారంగాని, డబ్బుగాని వుండదని ఇంటివారు చెప్పారు. పిల్లలులేని ఆమె తన సోదరి కుమార్తెని పెంచుకుంటున్నది.

పట్టణ డి. యస్. పి. శ్రీ ఎ. రామచంద్రుడు మృతదేహాన్ని ప్రాంతానికి వెళ్ళి దర్యాప్తు ప్రారంభించారు. కైరమ్ యస్. ఐ. శ్రీ అంజనేయులు సహాయపడుతున్నారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చెయ్యలేదు

కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం ప్రారంభం

న్యూఢిల్లి, జులై 28

భారతకమ్యూనిస్టుపార్టి కేంద్ర కార్యవర్గ మూడురోజుల సమావేశం నిన్న యిక్కడ ప్రారంభమయింది.

జాతీయసమితి సమావేశం జులై 30 వ తేదీన ప్రారంభమయి, ఆగస్టు నాలుగవ తేదీ వరకు జరుగుతుంది.

దేశంలో రాజకీయ, ఆర్థిక పరిస్థితులను కార్యవర్గం సమీక్షిస్తుంది.

మతతత్వ సంస్థల నిషేధం: నాగపూర్ సదస్సు డిమాండ్

నాగపూర్, జులై 28

దేశంలోని మతతత్వ సంస్థలన్నింటిని నిషేధించాలని నేడిక్కడ జరిగిన మతతత్వ వ్యతిరేక సదస్సు డిమాండు చేసింది.

నాగపూర్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఆధ్వర్యాన జరిగిన ఈ సదస్సులో కేంద్ర మంత్రి శ్రీ బి. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ దేశంలోని మితవాద శక్తులు దేశ పురోగతిని అడ్డుకొనాలని ప్రయత్నిస్తున్నాయని అన్నారు.

ప్రస్తుతం ప్రగతిశీల శక్తులకు అభివృద్ధి నిరోధక శక్తులకు మధ్య పోరాటం జరుగుతున్నదని ఆయన అన్నారు.

శివసేనతో కాంగ్రెస్‌కు ఎల్లాంటి పొత్తు, అవగాహన లేకపోయినప్పటికీ, బొంబాయిలో శివసేనకార్యకలాపాలు యెడ కాంగ్రెస్ సహనం వహించిందని రక్షణ మంత్రిత్వ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ వి. సి. శుక్లా సదస్సులో ప్రసంగిస్తూ తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రారంభంలో సంఘర్షణ జరుగుతుండటం లోక్‌సభకు జరిగిన ఈ ఎన్నికల విషయాన్ని ప్రస్తావించి కాంగ్రెస్ పొరపాటు చేసిందని, అది మళ్ళీ పునరావృతం కాకూడదని అన్నాడు.

దేశభక్తి విషయం ప్రస్తావించి మార్క్సిస్టు పార్టీ అధికారంలోకి రాకుండా వుండేందుకు కాంగ్రెస్ ముస్లిం లీగ్ సహాయాన్ని తీసుకొన్నదని, అవిధంగా రాష్ట్రంలో హింసా తర్కాలు జరక్కుండా, విచారణ గలిగిందని అన్నారు.

గుంతకల్లులో నిరసనవారం

గుంతకల్లు, జులై 28

పెద్దఎత్తున సాగుతున్న పగసాధింపు దర్యాప్తులకు నిరసనగా ఈనెల 22 నుండి 28 వరకుయిక్కడ రైల్వేకార్మికులు నిరసన వారం పాటించారు.

గుంతకల్లు డివిజన్‌లో ఇన్నుటివరకు 134 మంది కాంట్రాక్టు ఉద్యోగులను, 89 మంది రోజువారీ కలాసీలను, 16 మంది సర్వజెంటు ఉద్యోగులను ఉద్యోగాలనుండి తొలగించారు.

రైల్వేల మంత్రి హోదాలోనున్న హోదాలు యిస్తున్నప్పటికి వీరిని యింకా తిరిగి ఉద్యోగాల్లో చేర్చుకోలేదు.

సహకార సంఘాల విస్తరణకు నిర్ణయం

సహకారశాఖ మంత్రుల సమావేశంలో

న్యూఢిల్లి, జులై 28

వ్యవసాయదారుల వస్తువుల సంపాదన దేశపరిధి నిమిత్తం అన్ని రాష్ట్రాలలోని సహకార సంఘాలను విస్తరించాలని రెండు రోజులపాటు జరిగిన రాష్ట్రాల సహకార శాఖ మంత్రుల సమావేశం నిర్ణయించింది.

రైతులకు వార్షిక ఉత్పత్తి అవసరాలకే కాకుండా, మార్కెటింగ్ చర్యల ద్వారా పెట్టుబడులు, అభివృద్ధి కార్యక్రమాలను కూడా సహకార సంఘాలు కల్పించేందుకు సహకార సంఘాలను విస్తరించడం చేయవలసిన మంత్రులు సమర్థించారు.

కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. ఎ. పింటో సమావేశానికి అధ్యక్షత వహించారు. అఖిలభారత ప్రణాళికలో సహకార సంఘాలను నిర్మించిన లక్ష్యాలను సాధించే విషయంపై చర్చలు జరిపేందుకు యీ సమావేశం ఏర్పాటు చేసుకోబడింది.

సహకార సంఘాలను బలపరిచిన రుణాలు అన్నా డి. యం. కె. పార్టీ మెంబరు నటుడు శ్రీ యస్. యం. ముత్తుస్వామి, డి. ఎస్. పి. కె. మున్నేటి కజగం అధ్యక్షులు శ్రీ వి. వి. వరదరాజన్, "తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ" నాయకులు శ్రీ మనలి కందస్వామి ప్రభృతులుకూడా ప్రసంగించారు.

సహకార వ్యవస్థను బలపరిచి, రుణాలు కార్యక్రమాన్ని మెరుగు పరచినట్లయితే, సహకార సంఘాలకు అన్ని విధాల సహకారం అందజేయవలసిందని రిజర్వు బ్యాంకు తరపున మంత్రులకు హామీ యివ్వబడిందని సమావేశం వర్గాలు తెలిపాయి.

ప్రభుత్వపరిపాలనాధ్యక్షులతో సహకార సంఘాలు మరింత పెద్ద పాత్రను నిర్వహించాలని మంత్రులు అభిప్రాయపడ్డారు.

ప్రొసెసింగ్, మార్కెటింగ్ సహకార సంఘాలు జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ అధికంగా సహాయం చేయవలసిన అవసరమని తెలిపారు.

సహకార ఉద్యమానికి సంబంధించిన అంశాలపై రిజర్వు బ్యాంకు చిన్న కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రులు సూచించారు.

కేరళ మంత్రి విజ్ఞప్తి

నిత్యజీవితావసర వస్తువుల సరఫరాకు సంబంధించి కేరళ సహకారశాఖమంత్రి శ్రీ యస్. కె. బాలకృష్ణన్ అధ్యక్షతనుండి సమావేశంలో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు. సంఘటిత, ఆహారధాన్యాలు, కంట్రోలు వస్తువులు వంటి వినియోగ వస్తువులను సహకార సంఘాల ద్వారా సరఫరా చేసి, ఈ రంగం నుండి ప్రయోజనాలు ఎత్తివేయవలసి తమ అన్నారు.

కాశ్మీర్ సమస్యకు త్వరలోనే పరిష్కారం

షేక్ అబ్దుల్లా ఆశాభావం

శ్రీనగర్, జులై 28

27 ఏళ్ళుగా అపరిష్కృతంగా వున్న కాశ్మీర్ సమస్యకు కనుచూపు మేరలోనే పరిష్కారం లభ్యమయ్యే సూచనలున్నాయని షేక్ అబ్దుల్లా నేడు ఆశాభావం వ్యక్తం చేశారు.

మత సంబంధమైన సమావేశంలో మాట్లాడుతూ ఆయన పై విధంగా ఆశాభావం ప్రకటించారు.

కాశ్మీర్ సమస్యా నోళ ఒడిదుడుకులు దాటి అతి త్వరలోనే గమ్యస్థానం చేరుతుందన్న ఆశాభావం తమకున్నదని ఆయన అన్నారు.

మద్దూరి మృతికి దాశరథి సంతాపం

మద్రాసు, జులై 28

మద్దూరి చంద్రశేఖరరావు మృతికి సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి సామయికి ప్రకటిస్తూ ప్రముఖ కవి శ్రీ దాశరథి ఒక ప్రకటన చేశారు.

"నా ప్రియమిత్రులు, ప్రముఖ ప్రజా నాయకులు, పత్రికా రచయిత అయిన శ్రీ మద్దూరి చంద్రశేఖరరావు మనలోనే నన్న ఘోరవార్త విని విశేషమైన శ్రేణి కమ్యూనిస్టు నాయకుని ఆంధ్రదేశం పోగొట్టుకుంది అని శ్రీ గోదాడ నిరీక్షణరావు తమ సంతాప ప్రకటనలో జోహార్లర్పించారు.

గోదాడ నిరీక్షణరావు

మద్దూరి చంద్రశేఖరరావుగారి ప్రాతలు అతి సమర్థవంతమైనవి, సూటిగా అత్యుత్తమస్థాయికి చేరింది, యావత్ క్రమం ఉప్పొంగేదిగానుండేవి అన్నారు. ప్రకటనలతో పెరిగిన ఉత్తమ శ్రేణి కమ్యూనిస్టు నాయకుని ఆంధ్రదేశం పోగొట్టుకుంది అని శ్రీ గోదాడ నిరీక్షణరావు తమ సంతాప ప్రకటనలో జోహార్లర్పించారు.

గన్నవరం బాకు

మద్దూరి చంద్రశేఖరరావుగారి ప్రాతలు అతి సమర్థవంతంగా, సూటిగా అత్యుత్తమస్థాయికి చేరింది, యావత్ క్రమం ఉప్పొంగేదిగానుండేవి అన్నారు. ప్రకటనలతో పెరిగిన ఉత్తమ శ్రేణి కమ్యూనిస్టు నాయకుని ఆంధ్రదేశం పోగొట్టుకుంది అని శ్రీ గోదాడ నిరీక్షణరావు తమ సంతాప ప్రకటనలో జోహార్లర్పించారు.

గన్నవరం బాకు

కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖుడైన వహించిన అనేకమంది యువకులను కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దినవారులుతుల్యులైన కామ్రేడ్ చంద్రంగారి మరణవార్త మమ్ము దుఃఖ సముద్రంలో ముంచివేసింది అన్నవరం బాకు కమ్యూనిస్టు సమితి తరపున కార్యదర్శి శ్రీ గొంది వెంకటేశ్వరరావు విప్లవ జోహార్లర్పించారు.

శ్రీ చౌన రామలింగయ్య

"మూలోటి, అనామకుడు నెందరినో పత్రికలలో నడిపించి గరిగిన విద్వాంసు, మానవతావాది, రాజకీయపెత్తి యిక లేకపోయి తెలిసి ఎంతగానో విచారిస్తున్నామని ఆ తమ మిత్రులు శ్రీ చౌన రామలింగయ్య ప్రగాఢ సంతాపం తెలిపారు.

పామర్రు గ్రామ కమ్యూనిస్టు శాఖ

పామర్రు గ్రామ కమ్యూనిస్టు శాఖ శ్రీ లక్ష్మీపెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన సమావేశమై శ్రీ మద్దూరి చంద్ర శేఖరరావు మృతికి గాఢసంతాపం ప్రకటించింది.

పార్టికి అనేక దఫాలలో అమూల్యమైన సహకారాన్నిచ్చిన ఆ కామ్రేడు లేకపోవడం తీరనిలోటు అని శ్రీ తిరుమలశెట్టి కోటేశ్వరరావు, పామర్రు శాఖకాయం తరపున శ్రీ ఎం. కాళిదాసు గాఢ సంతాపం ప్రకటించారు.

కృష్ణాజిల్లా అ.ర.సంఘం సంతాపం

విజయవాడ, జులై 27

అభ్యుదయ సాహిత్యవేత్త యువ కవి దేశిన కమ్యూనిస్టు ఉద్యమ నిష్ఠాతమైన నేత దేశిన కమ్యూనిస్టు ఉద్యమ నిష్ఠాత, సాహితీవేత్త మిత్రులు కామ్రేడ్ మద్దూరి చంద్రంగారిమృతివల్ల కృష్ణాజిల్లాఅభ్యుదయరచయితలసంఘం కార్యవర్గం తన ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేసింది.

బస్సు ప్రమాదంలో మహిళ మృతి

వెల్లూరు, జులై 29

ఇక్కడకు 14 కి.మీ.దూర సమీపంలో నున్న యాదగిరి నరసింహస్వామి దేవాలయం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో ఒక మహిళ మరణించింది. మరో ఆరుగురు గాయపడ్డారు.

ఈ దేవాలయంవద్దకు భక్తులను తీసుకు వెళ్ళి తిరిగివస్తున్న బస్సు రోడ్లు వదిలి బోయింది.

ఈ నెల 25 న ఈ దేవాలయం వద్ద మహా యజ్ఞం ప్రారంభమైననాటి నుండి అనేకమందిభక్తులువచ్చి వెళ్తూవున్నారు.

చక్కెర పరిశ్రమ జాతీయీకరణ

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లి, జులై 29

చక్కెర పరిశ్రమ పద్యాపు కమిషన్ నివేదిక మేరకు చక్కెర పరిశ్రమను జాతీయంచేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. సింథె చెప్పారు.

ప్రస్తుత సమావేశంలోనే ఈ నివేదికను పార్లమెంట్‌కు సమర్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఇడిక్కి జిల్లాలో 23 మంది మృతి

వరదల మూలంగా

కొట్టాయం, జులై 29

కేరళ రాష్ట్రంలోని ఇడిక్కి జిల్లాలో మట్టిపెళ్ళలు కూలడం, వరదల వల్ల చెలరేగి ఉదయానికి 23 మంది మరణించినట్లు అధికారవర్గాలు తెలియజేశాయి.

మరణించిన వారి సంఖ్య 50 వరకు వుండుతుందని అధికార వర్గాలు తెలియజేయగా, యింతవరకు 18 మృతుల కాయాలు మాత్రమే దొరకినట్లు పోలీసులు తెలియజేశారు.

పోస్టుమార్టం ముగ్గురు వ్యక్తులు మరణించగా మట్టి పెళ్ళల్లోకిరుక్కుపోయి మట్టి పెళ్ళలు కూలడం, వరదల వల్ల చెలరేగి ఉదయానికి 23 మంది మరణించినట్లు అధికారవర్గాలు తెలియజేశాయి.

మరణించిన వారి సంఖ్య 50 వరకు వుండుతుందని అధికార వర్గాలు తెలియజేయగా, యింతవరకు 18 మృతుల కాయాలు మాత్రమే దొరకినట్లు పోలీసులు తెలియజేశారు.

పోస్టుమార్టం ముగ్గురు వ్యక్తులు మరణించగా మట్టి పెళ్ళల్లోకిరుక్కుపోయి మట్టి పెళ్ళలు కూలడం వల్ల మరణించినట్లు పోలీసులు చెప్పారు. వరదల మూలంగా విద్యుత్ కేంద్రం నీటి చెయ్యకుండా నిలిచిపోయింది.

ఇడిక్కి జిల్లాలోని పలుచోట్ల గతనాలుగు రోజులుగా వార్తా సౌకర్యాలు, టెలిఫోన్ సౌకర్యాలు నిలిచిపోయాయి.

ఇద్దరు పిల్లలు మునక

కొట్టాయం, జులై 29

ఇక్కడకు సమీపంలోనున్న చెంగనూర్ వద్ద ఒక కాల్వలో ఇద్దరు స్కూలు పిల్లలు మునిగిపోయినట్లు ఇక్కడకందిన సమాచారం తెలుపుతూంది.

సిమ్లాఒప్పందాన్ని భుట్టో అమలు పరచక తప్పదు

శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన

జలంధర్, జులై 28

పాక్ ప్రధాని భుట్టో సిమ్లా ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలుపరుస్తారని, ఎందుచేతనంటే ప్రస్తుతపరిస్థితిలో వారికి అమలుకు మరోమార్గం లేదని విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

నేటి సాయంత్రం ఇక్కడ బహిరంగ సభలో శ్రీ స్వరణ్‌సింగ్ ప్రసంగిస్తూ భారతదేశం జరిపిన అణు పరీక్షను అనవసరంగా తీసుకొని, సిమ్లా ఒప్పందం అమలును వాయిదా వేస్తూ, జాతీయగీతంగా తాను ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పై చర్యలకు పాల్పడుతున్నారని శ్రీ సింగ్ విమర్శించారు.

అయితే త్వరలోగాని లేదా మరికొంత ఆలస్యంగానైనా భారత్‌తో భుట్టో ఒప్పందానికి రాకతప్పదని అన్నారు.

తన పొరుగుదేశాలైన నేపాల్, సిక్కిం, భూటాన్, బంగ్లాదేశ్, బర్మా, శ్రీలంకతో పాటు ఏదైనా అభ్యంతరం లేని పొరుగు దేశం భారతదేశం మరియ్యరించబడుతున్నదని, అదేవిధంగా పాకిస్తాన్‌తో భారతదేశం సామరస్యం నెరపాలని భారత్ కోరుకుంటున్నదని అయన అన్నారు. ఇదేవిధంగా పాకిస్తాన్ కూడా ఆలోచిస్తుందని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

పాకిస్తాన్ ఆయుధ సంపత్తిని పెంపొందించుకుంటున్నదనడం వాస్తవమేనని, భుట్టో అంగీకరించినట్లు పాక్ రేడియో తెలియజేసింది. తిలూరిస్తాన్‌లోని పెషావర్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ స్వదేశీ విదేశీ ప్రమాదాలను పాక్ పైన్యం ఎదుర్కొగలదని అన్నాడు.

భారతసైన్యం పోరాడినందువల్ల పాకిస్తాన్‌ను ఓడించేటేమి పూర్తిగా అడ్డుకున్నదని, సాంకేతిక పరంగా ఆలో భారతదేశం జరుపుతున్న విధానాలను తాను పూర్తి లేదని అన్నాడు. అణుపరీక్ష జరిపినందుకు భారతదేశం క్షమాపణ చెప్పుకోవలసి అన్నాడు. ఈ ప్రాంతంలో శాంతి స్థాపనకు పొరుగుదేశాలు సహకరిస్తున్న పక్షంలో పాకిస్తాన్ సహకరించడం అవసరమని అన్నాడు.

శ్రీ షేర్ అఫ్జల్‌ఖాన్ జరుపుతున్న కృషి ప్రస్తావిస్తూ ఆయన పై అధికారి గణనీయమైన మార్పు వచ్చిందని అన్నాడు.

కాశ్మీరు రాష్ట్రంలో అంతర్యుద్ధాన్ని ఆపుచేయడానికి, ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజాలను అమలుకుగాను విధ్వంసాన్ని సరి కంగా అంతం చేయవలసి వస్తుందని అన్నాడు.

ఇక పొరుగుదేశాలైన నేపాల్, సిక్కిం, భూటాన్, బంగ్లాదేశ్, బర్మా, శ్రీలంకతో పాటు ఏదైనా అభ్యంతరం లేని పొరుగు దేశం భారతదేశం పరిమ్యరించబడుతున్నదని, అదేవిధంగా పాకిస్తాన్‌తో భారతదేశం సామరస్యం నెరపాలని భారత్ కోరుకుంటున్నదని అయన అన్నారు. ఇదేవిధంగా పాకిస్తాన్ కూడా ఆలోచిస్తుందని ఆశిస్తున్నామని అయన అన్నారు.

భ

కార్మిక వ్యతిరేక ఆర్డినెన్సులపై పోరాటం

తంతితపాలా ఉద్యోగ నాయకుల పిలుపు

భీమవరం, జులై 29

ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక ఆర్డినెన్సులను గ్రామీణ వర్గం దృఢసంకల్పంతో ప్రతిఘటించాలని తంతి-తపాలా ఉద్యోగుల నాయకులు శ్రీ టి. ప్రకాశ్ గుప్తా, ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యం. సి. యస్. కవరి పిలుపునిచ్చారు.

అఖిలభారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ క్లాస్ మూడు, లైన్‌స్టాఫ్ మరియు క్లాస్ నాలుగు ఆంధ్ర-రీజియన్ 13వ రాష్ట్రసంయుక్త కార్మిక మహాసభల సందర్భంగా జులై 16వ బుధవారం జరిగిన బహిరంగసభలో పై నాయకులు ప్రసంగించారు. అధికారిక, శాసన వేతనాలకు సకలరకాల కార్యాలకతలిస్తూ సామాన్య మానవుని అవసరాలు తీర్చలేకపోతున్న యీ కేంద్రప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని కవరీ పిలుపు యిచ్చారు.

సమ్మెలవల్ల దరలు పెరుగుతున్నాయన్న మాటకపు ప్రచారాన్ని ఆయన ఖండించారు. గ్రామీణ వర్గం ఒక్కటీ మీద పడ్డట్టేనన్న యీ దుష్ట విధానాలను ప్రతి పట్టింపులేనిది అయిన చేస్తారు.

తరువాత శ్రీ టి. ప్రకాశ్ గుప్తా ప్రసంగిస్తూ, ప్రభుత్వం ఐ. టి. వి. ఆర్. తీసేసిన ఆర్డినెన్సులవల్ల కార్మికులకు ఎమ్మాత్రం ప్రయోజనం జరగకపోగా హానికరమవుతుందని అన్నారు.

తరువాత సభకు అధ్యక్షత వహించిన ఆంధ్ర పోస్టల్ కార్యదర్శి శ్రీ ఏ. సూర్యనారాయణ ప్రసంగించారు. సభ ప్రారంభంలో శ్రీ డి. మల్లికార్జునరావు ప్రసంగించగా అయ్య నరేష్ వందనం చేశారు.

అభ్యర్థనసంఘం అధ్యక్షులు శ్రీ కురిచేటి సత్యనారాయణమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ వాగీశ్వరరావు సందేశాలు చదివారు. శ్రీయుతులు రాజారావు, కె. సత్యనారాయణరాజు ప్రభృతులు ప్రసంగించారు.

సభకు ముందు నాలుగువందలమంది ప్రతినిధులు పూరేగింపు జరిపారు.

టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ క్లాస్-3 ఎంప్లాయీస్ యూనియన్

జులై 16వ తేదీ ముగిసిన ఆంధ్రవర్కిల్ టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ క్లాస్-3 వదమూడవ మహాసభ భీమవరం టెలిఫోన్ ఆపరేటర్ శ్రీ యస్. నాగేశ్వరరావును అధ్యక్షులుగాను, వర్కిల్ కార్యదర్శిగా శ్రీ ఏ. సూర్యనారాయణ (ఇంజనీరింగ్ సూపర్వైజర్, టెలిగ్రాఫ్, హైదరాబాద్ డివిజన్)లను ఎన్నుకున్నది.

ఉపాధ్యక్షులుగా శ్రీ కె. ఇ. ప్రకాశం, [illegible] నిర్వహించారు. కార్యదర్శులుగా యస్. జానార్దనరావు, కె. ఆంజనేయులు, డి. మల్లికార్జునరావు, జి. వెంకటరెడ్డి, కోశాధికారిగా ఎ. రామచంద్రరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీయం.ఎ.శివరామయ్యలను ఎన్నుకున్నారు.

యూనియన్ ఆఫీసు లేకపోవడం, తంతి, తపాలాశాఖ సగ సాధించిన విజయాలు మహాసభ ఖండిస్తూ దీనిపై పోరాటం జరపాలని తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్‌లో టెలిఫోన్ సర్వీసులను పెంచుకునేందుకు కృషి చేయాలని, సిబ్బంది కొరతను, సరిగ్గా కాలు లేకపోవటాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్ళాలని మహాసభ ఒక తీర్మానంలో నిర్ణయించింది.

లైన్‌స్టాఫ్, క్లాసు-4 యూనియన్ మహాసభ

ఇదే సందర్భంగా జరిగిన లైన్‌స్టాఫ్, క్లాసు-4 ఎంప్లాయీస్ యూనియన్ మహాసభ అధ్యక్షులుగా శ్రీ ఏ. సూర్యనారాయణ, వర్కిల్ కార్యదర్శిగా శ్రీ యం. జానార్దనరావులను ఎన్నుకున్నది.

ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు కె. చిన్నకోటయ్య, యస్. వెంకటేశ్వరరావు, హోల్డు కార్యదర్శులుగా టి. నారాయణరెడ్డి, యస్. రమణ కె. వీరస్వామి, ఎం. మహేశ్వరరావు, బి. వెంకటరావు, కోశాధికారిగా జి. నరసింహులు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వి. అగస్టీన్, ఆడిటర్‌గా శ్రీ యస్. జానార్దనరావు ఎను మహాసభ ఎన్నుకొన్నది.

విద్యుదుత్పత్తి ప్రణాళికలను సరిగ్గా అమలుపరచకపోవటం, లైన్‌స్టాఫ్ మ్యాన్ తగిన కారణమైన రాష్ట్ర విద్యుత్ బోర్డు ప్రైవేటీకరణ మహాసభ ఒక తీర్మానంలో ఖండించింది.

కనీస వేతనాలు నిర్ణయించి స్కేళ్లను రు. 210-400 లు, లైన్ ఇన్‌స్పెక్టర్లకు రు. 280-580 జీతాన్ని నిర్ణయించి, వారికి ఇంజినీర్లతో సమానమైన హోదాను యివ్వాలని మహాసభ కోరింది.

దొంగవోటు వందిస్తున్న వ్యక్తికి 12 ఏళ్ళ శిక్ష

కరీంనగర్, జులై 28

దొంగ వోటర్ జాబితాలో పేరు నమోదు చేస్తున్న నేరానికి 28 ఏళ్ళ వయస్సుగల జిల్లా స్వరూపాన్ గ్రామానికి చెందిన యూసుఫ్ అలీ సానా అనే వ్యక్తికి పెద్దపల్లి విచారణ సంస్థ 12 సంవత్సరాల కఠిన శిక్ష విధించింది. ఇలా అతనికి విధించిన శిక్షను జిల్లా సెషన్స్ జడ్జి తీర్పునిచ్చారు.

ఆ వ్యక్తి మార్చి 13వ తేదీన 20 పదిరూపాయల నోటుతో పట్టుబడ్డాడు. అనంతరం జరిగిన దాడిలో పోలీసు, ప్రింటింగ్ నోట్లు స్వాధీనపరచుకున్నారు. తెలంగాణ విమోచనోద్యమ సమితి కార్యదర్శి శ్రీ ఎ. శ్రీనివాస్ ఈ కేసును నిర్వహించారు.

విశ్వకవి పాబ్లో నెరూడా

గుంటూరు సభలో జోహార్లు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జులై 28

పాబ్లో నెరూడా ప్రజాకవికి జేజేలు, వారికొరకై పరితపించిన ప్రపంచ మహాకవుడు గుంటూరులో ఈనెల 12వ తేదిన జరిగిన జయంత్యుత్సవ సభలో పలువురు జోహార్లర్పించారు.

చిలీ దేశ మహాకవి పాబ్లో నెరూడా 70వ జన్మదినోత్సవ సభ ఈనెల 12వ తేదీ సాయంత్రం ఇన్కమ్ టాక్స్ కార్యాలయంపక్కన జరిగింది. జిల్లా జరసం, ఇన్కమ్ టాక్స్ ఇండో-జి. డి. ఆర్. మైత్రిసంఘాలు, జిల్లా శాంతి సంఘాలు సంయుక్తంగా ఈ సభను నిర్వహించాయి. భారత్, సోవియట్ పతాకాలతో వాలు జి.డి.ఆర్. శాంతిసంఘ పతాకాలతో సభాప్రాంగణం శోభాయమానంగా కూపొందింది.

జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా. ఏ. రామారావు సభా ప్రాముఖ్యతను వివరించి వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. జిల్లా జరసం అధ్యక్షులు శ్రీ కె. యస్. రావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ కె. యస్. రావు మాట్లాడుతూ చివరి క్షణంవరకు తమ్యూనిస్టుగా ప్రజా కవిగా జీవించి మరణించిన మహాకవి పాబ్లో నెరూడా యని చిలీ ప్రజల పోరాటమే నెరూడా జీవితం, కవిత్వమూనని కీర్తించారు.

పోస్ట్‌గ్రాడ్యుయేట్ కేంద్రం తెలుగుశాఖ శ్రీ రాధామనోహర్ తమ ప్రసంగ వ్యాసం చదువుతూ నెరూడా రచించిన హైత్సు ఆఫ్ మాచ్చూ పీచ్చూ" గేయ సంపుటి ఎక్కువ ప్రాముఖ్యం పొందినదని సాంకేతిక పదజాలంతో కవిత్వం నిర్మించడం విశిష్టత యని కీర్తించారు.

శ్రీ నాళం రవీంద్రనాథ్ మాట్లాడుతూ, నెరూడా తన కవిత్వంతో ప్రపంచాన్నే పులకింత లూగించిన ప్రపంచ మహాకవి యని, కవుల వాణిని నిర్బంధాలద్వారా అణచడం అసాధ్యమని చెప్పుటకు నెరూడా జీవితం ప్రత్యక్షనిదర్శనమని పేర్కొన్నారు.

ప్రముఖ న్యాయవాది శ్రీ కొన్నెలగడ్డ జోషి మాట్లాడుతూ కమ్యూనిజాన్ని కనీవియైనా కనీసగా చిత్రించిన మహనీయ కవి నెరూడాయని పేర్కొని నూన సభకులు మానవుడందరూ ఎమానులను న్యాయం గుర్తించుటకు నెరూడా జీవితాన్ని ఆదర్శంగా గైకొనాలని అన్నారు.

అనంతరం పి.ఆర్.సం. కవులను అరెస్టు చేయటాన్ని తీవ్రంగా గర్హిస్తూ వారందరినీ, లేషరతుగా వెంటనే విడుదల చేయాలని తీర్మానించారు.

అంతర్జాతీయ గేయ అలాపన తర్వాత నోవియట్ పిల్లల ప్రదర్శనలతో సభ విజయవంతంగా ముగిసింది.

కరుణానిధి బెదిరింపు

మద్రాసు, జులై 28

రాష్ట్రంలోని ఆహార పరిస్థితి విషయంగా తీసుకొని ఆందోళనలు సృష్టించేవారియెడల ప్రభుత్వం తీవ్రంగా వ్యవహరిస్తుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నెడిక్కడ హెచ్చరించారు.

రెండురోజులపాటు జరిగిన కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతూ తీవ్రవాదులనుని, విధ్వంసకారులనుని చెప్పుకొంటూ కొన్ని శక్తులు రాష్ట్రంలో అశాంతి పరిస్థితిని సృష్టించదలచాయని ఆరోపించారు.

ఈ శక్తులను జిల్లా అధికారులు కనిపెట్టి వుండి తీవ్రమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ప్రజలుగాని, రాజకీయ పార్టీలుగాని దొంగ విజ్ఞప్తులకు, బ్లాక్‌మార్కెటు దారులను వదులుకొనడంలో ప్రభుత్వానికి సహాయ పడితే మంచిది. అలాకాక నట్టాన్ని మరి చేతుల్లోకి తీసుకుంటే మాత్రం ప్రభుత్వం సహించదు అని అన్నారు.

గత సంవత్సరం ఆహార ధాన్యాల ఉత్పత్తి కంటే 4 లక్షల టన్నుల వరకు పడిపోవడం, ఎరువుల ధర పెరిగిపోవడం ప్రస్తుత ఆహార పరిస్థితికి కారణాలని ఆయన అన్నారు.

మరో 7 వేలమందికి సర్వీస్ బేక రద్దు

దక్షిణమధ్య రైల్వే ప్రకటన

హైదరాబాదు, జులై 28

1974 మేనెలలో జరిగిన సమ్మెలో పాల్గొన్న మరో 7 వేలమంది రైల్వే కార్మికుల సర్వీసు బ్రేకేమ దక్షిణమధ్య రైల్వే రద్దు చేసింది. ఈ విధంగా యింతవరకు మొత్తం 17 వేలమందికి వచ్చిన సర్వీసు బ్రేక్ రద్దు చేయ్యబడింది.

దక్షిణమధ్య రైల్వే చేసిన వక్రికాప్రకటన మేరకు, ఉద్యోగాలనుండి తొలగింపబడిన మరో 110మందిని తిరిగి ఉద్యోగంలో పెట్టుకోడంతో, యింతవరకు 200 మందిని తిరిగి ఉద్యోగంలో పెట్టుకుంది.

రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులచే "నిరసన వారం"

హైదరాబాద్, జులై 28

ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, సగ సాధించిన ఉద్యోగ, వేతన స్థంభన ఆర్డినెన్సులకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా గరిష్ట 40 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెట్టెందకు మొదటి వారాన్ని నిరసన వారంగా పాటించనున్నారని అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీనివాసులు పేర్కొన్నారు.

ఆగస్టులో జిల్లా, రాష్ట్రాల స్థాయిలో పదవ్యులు జరుగుతాయని, తరువాత నిరసన వారాన్ని పాటించడం జరుగుతుందని అన్నారు.

నిరసన వారంలో ఉద్యోగులు బ్యాడ్జీలను ధరించి ప్రదర్శనలు, సభలు జరుపుతారని అన్నారు.

ఉత్తమ పంచాయతీలను ఎంపికచేసే కమిటీ

హైదరాబాద్, జులై 28

కేంద్ర పథకంక్రింద అదనపు రిజర్వు నిధుల [illegible] ఇవ్వనున్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక రాష్ట్ర స్థాయి కమిటీని నియమించింది.

ప్రభుత్వ పంచాయతీరాజ్ కార్యదర్శి శ్రీ యం. వి. గోపాల్ ఈ కమిటీ అధ్యక్షులుగా వుంటారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు శ్రీ యస్. యతిరాజారావు, మద్రాసు సుబ్బారెడ్డి (యం.యల్.ఎ.), న. హేచ్. సత్యనారాయణ, (యం.యల్.ఎ) కమిటీ సభ్యులుగా వుంటారు.

ఈ పథకంక్రింద జాతీయ స్థాయిలో మొదటి బహుమతి రు. 5 వేలు, ద్వితీయ బహుమతి రు. 3 వేలు, రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి రు. 1000, ద్వితీయబహుమతి రు. 500, తృతీయ బహుమతి రు. 300 యివ్వబడతాయి.

ఆళ్ళగడ్డలో ఎంపీపుల ఆందోళన

ఆళ్ళగడ్డ, జులై 28

కర్నూలుజిల్లా ఆళ్ళగడ్డ తాలూకాలో ఎమ్పీపుల గుర్తింపు కార్డులు ఇంతవరకూ పంపిణీ చేయలేదు. పర్మిట్లు ప్రాతిపదికగా ఎమ్పీపుల పంపిణీ యిం. ఎ. నగరి సమితి చేపట్టింది. పర్మిట్లు కొరకు గ్రామాలనుండి రైతులు గుంపులు, గుంపులుగా ఆళ్ళగడ్డ తహసీల్దార్ వద్దకు రావటం, పర్మిట్లు కొరకు పిగాపడటం, వాటిని తీసుకొనే సరికి ప్రాణాలు, తోకలు రావటం జరుగుతుంది. తీరా పర్మిట్లు పుచ్చుకొని దూరాభారం వెళ్లితే, అందులో పేరుచేసిన పనులు లేవని తప్పుకొట్టడం జరుగుతుంది. వాటిని తహసీల్దార్లకు వెళ్లి సేకరించుకుని, తరువాత మరలా వూరి చేసేసరికి రెండు దినాలు యిరవై రూపాయిల ఖర్చులో ముగుస్తుంది. మొత్తమీద ఎమ్పీపుల పంపిణీ అనేక లోపాలతో నడుస్తుంది.

ప్రధానిపై రాజ్ నారాయణ్ ఆరోపణలు

ఆగ్రా, జులై 28

రాష్ట్రపతి ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థి శ్రీ వరాహగిరి అని ఆహ్వానించి గమనిస్తూనే స్వతి సభ్యులకు లేకుండునట్లు ప్రతిపక్ష సభ్యులలో చీలికలు సృష్టించేందుకై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రయత్నిస్తున్నారని సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకులు శ్రీ రాజనారాయణ్, ఎం. పి. నేడు ఆరోపించారు.

రాష్ట్రపతిపదవికి వరాహగిరి అభ్యర్థిత్వం తమ పార్టీ తరఫున నిలబెట్టినందుకు, కాంగ్రెస్‌లో తలుగుబాటువాళ్ళకి అభ్యర్థి చెందుతుందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు.

ప్రదేశానికి వెళ్ళి తిరిగి వస్తుండగా ప్రతిపక్ష నాయకులు చుట్టముట్టి దాడిలో పాడినారు.

ప్రజానాట్యమండలి సదస్సును జయప్రదం చేయండి

ఒకనాడు ఆంధ్రదేశంలో యువజన నోద్యమం మహత్తర చరిత్రను సృష్టించింది. ఉజ్వలంగా ప్రకాశించింది. సాంఘిక వైజ్ఞానిక సాంస్కృతిక రాజకీయ రంగాలలో గణనీయమైన సేవచేసి ఎంతోమంది యువకుల జీవితాలను తీర్చిదిద్దింది.

నాటి యువజనోద్యమంలో నేనూ పుట్టి పెరిగాం. చరిత్రాత్మకమైన ఆ పుణ్యమాన్ని నిర్మించాం ఆ పుణ్యమంలో నుంచే వైజ్ఞానికోద్యమం ఆవిర్భవించింది. ఆ పుణ్యమే ఆ తరువాత ప్రజా నాట్యమండలిగా రూపు తీసుకుంది. నిజానికి అనాటి ప్రజా నాట్యమండలిలో పనిచేసినవారిలో చాలా మంది యువజనోద్యమం నుండి వచ్చినవారే. అదొక మహోద్యమం. అది యువతలను నిర్మించింది. అయితే ఈ మధ్యకాలంలో ప్రజా నాట్యమండలి ఉద్యమం దీరవసడి పోయింది.

తిరిగి అలాంటి ఉద్యమాన్ని నిర్మించడానికి ఈ నాడు యువతరం నడుం కడుతున్నందుకు, అందుకు ప్రజానాట్యమండలి సదస్సును పెట్టెందుకు జరుపుతున్నందుకు యువజన కార్యకర్తలను ప్రజానాట్యమండలి కళాకారుల్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

ఆంధ్ర నాటక రంగస్థలంలో నవకళాన్ని ఎర్పరచి ప్రజలను జాగృతమొనర్చి దేశభక్తిని రగుల్కొల్పిన నాటకసంస్థ ప్రజా నాట్యమండలి.

ఉధృత వాతావరణం — ఉన్నతాశయాలు

ఉత్సాహంకొద్దీ నిర్మించింది కాదు ప్రజానాట్యమండలి. అది ఒక ఉధృతమైన వాతావరణంలో జన్మించింది.

కేవలం అర్థికలాభాల కొరకు నిర్మించింది కాదు. అది ఒక వున్నతాశయ ప్రబోధంతో దేశానికి ప్రజలకు సేవచేయడానికి పుట్టింది.

కళ కళకోసం కాదనీ, అది ప్రజలకు చెందిన ఆస్తి అనీ చాటింది.

కళ వ్యక్తులసొత్తు కాదనీ, అది ప్రజల కోసమని నిరూపించింది.

దేశంలో వచ్చిన రాజకీయ కల్లోలం వాతావరణంలో రూపొందింది ప్రజా నాట్యమండలి.

అదివరకు ఏనాడూ ఆంధ్ర నాటకరంగంలో కనీవినీ ఎరుగనంతటి మహత్తర చరిత్రనూ సృష్టించింది ప్రజా నాట్యమండలి.

గత చరిత్రకంటే ఈ యుగంలోని నాట్యకళ సంపూర్ణంగా ప్రజాసామాన్యం మధ్యకు పోయిందని చెప్పవచ్చును. ప్రజల రూపు రేఖలను దిద్దుకుంది. దీనికి అనేకమంది అత్యుదయరచయితలు, కళాకారులు దోహదమిచ్చారు.

ప్రభుత్వం పైశాచికంగా కాండవిస్తున్న రోజుల్లో అనేక ఇతర నాటక సమాజాల ద్వారా ప్రజానాట్యమండలి సంప్రదాయాలను ప్రజల ముందుకు తీసుకుపోయాడు. అనాటికి ఈనాటికి ప్రజా నాట్యమండలి అజేయమైంది. ఆంధ్రనాటకరంగ చరిత్రలో మరపురాని పుట్టాలను సృష్టించింది మహత్తర చైతన్యాన్ని తీసుకువచ్చింది. దోపిడీదారుల్ని, సంఘవిద్రోహులని, సంఘంలోవున్నతనాన్నూ కళారూపాలద్వారా కదిగివేసింది.

ఈనాడు పరిస్థితులు ఎన్నడూలేనంత అయోమయంగా పెరిగి పోయాయి. సమస్యలు అనంతమై సామాన్యుడి జీవితం దుర్భరమై పోయింది. ప్రతి రాజకీయ పక్షమూ, ప్రతి నాయకుడు ప్రజాస్వామ్యం గురించీ, పోషణం గురించీ, అణగారిపోయిన సామాన్య ప్రజలను గురించీ, ఎన్నెన్ని ఎన్నెన్ని అంటూ గొంతులు చించుకుని అరుస్తున్నారు. యువతరాన్ని తప్పు మార్గాలు పట్టిస్తున్నారు.

26 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాతకూడా ఆకలీ, అవినీతీ, నిరుద్యోగం, నిశ్శృంఖలంగా విజృంభిస్తున్న ఈ తరుణంలో ప్రజానాట్యమండలి సదస్సు ఒక పరిష్కార మార్గాన్ని ఆలోచించి ఈనాటి యువతరానికి ఒక చిరునామా మార్గాన్ని చూపిస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

యొక్క స్థితిగతులను అనుభవంగా వారి కష్టాల్లో పాలుపంచుకుని పరిష్కారం మార్గాలను కళా రూపాలద్వారా పరిష్కరించింది. ప్రజలు నాటక రంగాన్ని తమ కన్నుదిడ్డను ఆదరించినట్లు ఆదరించారు తరోజుల్లోనే.

ఉత్తేజకరమైన సాంప్రదాయం

ఈ మహత్తర కృషిలో నాట్యమండలి పక్షంబందరూ కలసికట్టుగా పని చేశారు. ప్రతివ్యక్తి దేశభక్తి ప్రపూరితుడై నడుం కట్టి పనిచేశారు. అనతికాలంలో ఆంధ్ర దేశమంతటా కొన్ని వేలమంది యువకుల్ని, యువతుల్ని దాని బారికిల్ని ప్రజా నాట్యమండలి ఆకర్షించింది. కొన్ని వందలమంది కళాకారులకు శిక్షణలు పేట్టి తరిఫీదు నిచ్చింది.

ఆనాడు ప్రజా పుద్యమాల్లో ప్రజా నాట్యమండలి ఒక మహత్తర శక్తిగా విలసిల్లింది. నాట్యమండలి ప్రదర్శనలంటే ఎవ్వరికీ ఎవిధమైన భేదాభిప్రాయాలూ వుండేవికావు. వుత్తమ మధ్యమ పేద ప్రజలందరూ అందరూ ఏక దృష్టితోచూచి ఆనందించారు.

ఈ విధంగా అనతికాలంలో ఆంధ్ర ప్రజలలో ఒక నూతన చైతన్యం కలిగించింది ప్రజా నాట్యమండలి. అంత త్వరితంగా ఏ దేశంలో పుద్యమం కూడా అందులో నాటక పుద్యమం ఇంతగా అభివృద్ధి పొందలేదు. ప్రజానాట్యమండలి కృషి దాని పుద్యమం ప్రభుత్వానికి కంటకమైంది. వెంటనే దీనిని కూడ రాజకీయ పుద్యమంగా చిత్రించి నమూలంగా ప్రజానాట్యమండలిని నాశనం చేయడానికి పూనుకుంది.

దాని ప్రజానాట్యమండలి పుద్యమంమహత్తరమైంది. దాని ఆశయాలు గొప్పవి. దాని పోషకులు ప్రజలు. నాట్యమండలి సుసంప్రదాయాలను దేశంలో అనేక నాటక సంస్థలు అనుసరించాయి. ఆంధ్ర నాటకరంగంలోవున్న ప్రతి నాటక సంస్థపైనా ప్రజానాట్యమండలి ప్రభావం పడిందానాడు.అనాటినుంచీ అనేకనాటకసమాజాలు వేరు వేరు అభ్యుదయ నాటక సమాజాల పేర్లతో ప్రజానాట్యమండలి ఉద్యమం కొత్త రూపు రేఖలను దిద్దుకుంది. దీనికి అనేక నాటక సంస్థలు అనుసరించాయి. ఆంధ్ర నాటకరంగంలోవున్న ప్రతి నాటక సంస్థపైనా ప్రజానాట్యమండలి ప్రభావం పడిందానాడు.అనాటినుంచీ అనేకనాటకసమాజాలు వేరు వేరు అభ్యుదయ నాటక సమాజాల పేర్లతో ప్రజానాట్యమండలి ఉద్యమం కొత్త రూపు రేఖలను దిద్దుకుంది. దీనికి అనేక మంది అత్యుదయరచయితలు, కళాకారులు దోహదమిచ్చారు.

ప్రభుత్వం పైశాచికంగా కాండవిస్తున్న రోజుల్లో అనేక ఇతర నాటక సమాజాల ద్వారా ప్రజానాట్యమండలి సంప్రదాయాలను ప్రజల ముందుకు తీసుకుపోయాడు. అనాటికి ఈనాటికి ప్రజా నాట్యమండలి అజేయమైంది. ఆంధ్రనాటకరంగ చరిత్రలో మరపురాని పుట్టాలను సృష్టించింది మహత్తర చైతన్యాన్ని తీసుకువచ్చింది.దోపిడీదారుల్ని, సంఘవిద్రోహుల్ని,సంఘంలోవున్నతనాన్నూ కళారూపాలద్వారా కదిగివేసింది.

ఈనాడు పరిస్థితులు ఎన్నడూలేనంత అయోమయంగా పెరిగి పోయాయి. సమస్యలు అనంతమై సామాన్యుడి జీవితం దుర్భరమై పోయింది. ప్రతి రాజకీయ పక్షమూ, ప్రతి నాయకుడు ప్రజాస్వామ్యం గురించీ, పోషణం గురించీ, అణగారిపోయిన సామాన్య ప్రజలను గురించీ, ఎన్నెన్ని ఎన్నెన్ని అంటూ గొంతులు చించుకుని అరుస్తున్నారు. యువతరాన్ని తప్పు మార్గాలు పట్టిస్తున్నారు.

26 సంవత్సరాల స్వాతంత్ర్యం తరువాతకూడా ఆకలీ, అవినీతీ, నిరుద్యోగం, నిశ్శృంఖలంగా విజృంభిస్తున్న ఈ తరుణంలో ప్రజానాట్యమండలి సదస్సు ఒక పరిష్కార మార్గాన్ని ఆలోచించి ఈనాటి యువతరానికి ఒక చిరునామా మార్గాన్ని చూపిస్తుందని ఆశిస్తున్నాను.

"ప్రభుత్వ ఉత్తర్వులను పాటించవద్దు"

— పోలీసులకు జయప్రకాష్ పిలుపు

జంషెడ్‌పూర్, జులై 28

ప్రభుత్వ ఉత్తర్వులను పాటించవద్దని పర్యవేక్షక నాయకుడు జయప్రకాష్ నారాయణ్ నేడు పోలీసులకు, వారి సీనియర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతపరిస్థితి గాంధీ పోరాటాలపై నేతను ఆందోళన అవారపడుతుంది. వూరి తరుగు బాటును చలుపజేస్తే దేశ కూడా పడ్డుంది అని ఆయన ఇక్కడి ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా పోలీసులపై ఆధారపడడంలేదు. పరిహారు రక్షణశాఖ సి. ఆర్. పి. పహరాన్ని కోరుతున్నారు.

సైన్యంలోని కొంతమంది నుంచి కూడా సాయం లేకుండా అందాయి. ఇదింతా ఏమవకర పరిస్థితి త్వరితంగా ఎస్కలుతున్నదని సూచిస్తుందని ఆయనన్నారు.

శాంతియుత ఆందోళన కారులపై బల ప్రయోగం చేయవలసి వచ్చినపుడు, ఇతర అన్యాయాలు జరుగుతున్నపుడు ప్రభుత్వ అధికారులను పోలీసులు అనుసరించరాదు అని ఆయనన్నారు.

జైళ్ళు భాళీగావుంటే సత్యాగ్రహులను అరెస్టు చేయాలన్నారు.

జనసభ రద్దు కోసం జరుగుతున్న ఆందోళనను పరిష్కరిస్తే తాను రాజీనామా చేయగలనని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, "తమరు రాజీనామాను కోరిన ప్రకటన అదికాలంలో కొనసాగాలని ఆయన అర్థం యిందునంటే ప్రజలే అయనను తొలగిస్తారు" అని ఆయన చెప్పారు.

విద్యార్థి, యువజన సమాఖ్యల ఎజెండా

పాట్నా, జులై 28

ఛాత్రసంఘర్ష సమితి ప్రస్తుతనడుస్తున్న ఆందోళన పోస్టు స్వభావాన్ని బహిర్గతం చేయవలసినదిగా బీహార్ విద్యార్థి, యువజన సమాఖ్యల రాష్ట్ర కౌన్సిల్ సంయుక్త సమావేశం విద్యార్థులకు, వారి గార్డియన్లను, ప్రజాస్వామ్య ప్రియులను విజ్ఞప్తి చేసింది.

ఈ ఉద్యమానికి మద్దతు నివ్వాలని అధికారులకు తీవ్ర చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని ఉద్బోధించి తేవలసిందిగా ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

పరీక్షలు హాజరుకోవాలని అధికారం జరిగించడంకు జరిగే ప్రయత్నాలను ప్రతిఘటించాలని ఈ సమావేశం నిర్ణయించింది.

ఛాత్రసంఘర్ష సమితికి చెందినవారు ఆందోళన కలిగిస్తున్న విద్య సంస్థల్లో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులను ఈ సమావేశం అభినందించింది.

లెజిస్లేచర్ల ప్రకటన

బీహార్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనపట్ల ఇద్దరు యస్. యస్. పి. లెజిస్లేచర్లు నెరిక్కడ ఒక ప్రకటనలో వ్యతిరేకతను వ్యక్తం చేశారు.

జయప్రకాశ్ నారాయణ్ పిలుపుతో మరకు శాసనసభ్యత్వాలకు మేము రాజీనామాలు యివ్వలేనందు లేదు. అయిన పార్టీ రహిత ప్రజాస్వామ్యంలో మాకు నమ్మకంలేదు అని వారా ప్రకటనలో పేర్కొన్నారు.

శాసనసభ రద్దుకోసం జరుగుతున్న ఆందోళన ప్రజాతంత్ర వ్యవస్థను విచ్ఛిన్నం చేసేందుకు జరిగే ప్రయత్నం మాత్రమేనని వారు చెప్పారు.

కండక్టరు ఆత్మహత్య

మాచెర్ల, జులై 28

మాచెర్ల సమితికి చెందిన కండ్లకుంట గ్రామ సర్పంచ్ శ్రీ గిట్టా నిన్న వాగిరెడ్డిపల్లి శనివారం 24 వ తారీఖున్నాడని సూడని తుంగాను. 26 వ తేదీ ఆదివారం ఆయన బహిరంగ తెలియజేశారు.

పాఠశాలలకు సహకరించిన పెద్దలకు, మిత్రులకు, ఆహ్వానసంఘం తరపున శ్రీ ఏ. దశరథరామయ్య అభినందనలు తెలియజేశారు. ఆహ్వాన సంఘంవారికి, పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సహకరించిన పెద్దలకు స్కూల్ కమిటీ తరపున శ్రీ కె. బుజ్జిరెడ్డి అభినందనలు తెలియజేశారు. మార్కెట్ యార్డు - లెదినిలం వర్కర్లాలి, భారత కమ్యూనిస్టుపార్టీ వర్కర్లాలి, యువజన - విద్యార్థి సంఘాలు వర్కర్లాలి అని వినాలాలమధ్య పాఠశాల కార్యక్రమం ముగిసింది.

పాఠశాల ముగింపుసందర్భంలో తల్లులు, అభిమానులు చేయిచిన 600 మందితో జరిగిన వూరేగింపు అనంతరం శ్రీ సి. శంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు ఏ. దశరథరామయ్య, ఎ. లింగేశ్వరరెడ్డి, జి. యల్లమందారెడ్డి, కె. చంద్రమోహన్, జి. ఎ. పద్మనాభయ్య ఉపన్యసించారు. అనంతరం ప్రజాదళం గుంటూరువారిచే "పల్నాటియుద్ధం" రాజకీయ జ్ఞానశక్తి చెప్పబడింది.

జూన్ 25 నుండి జులై 2వ తారీఖు వరకు అలూరా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఏ. దశరథరామయ్య, జిల్లాకమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ జి. వి. పద్మనాభయ్య, వెల్లంటి, రంగమయ్య, గొల్ల కంబయ్య, ముత్తాయపాడి, సోలీమోహనం గ్రామాలలో బొంబాయిలోకి తిరిగి పాఠశాల నిర్వహణజరగాను, రెండువేల రూపాయలు వసూలు చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, చేనేత కార్మికులు ఉదారంగా విరాళాలు యిచ్చారు.

యువజన - విద్యార్థి రాజకీయ పాఠశాల

నెల్లూరు, జులై 28

జిల్లా యువజన-విద్యార్థి రాజకీయ పాఠశాల జులై 5 నుండి 9 వరకు నెల్లూరు తాలూకా పల్లూరు గ్రామంలో జరిగింది. ఈ పాఠశాల ప్రదేశానికి కామ్రేడ్ 'దశకొమాల కొండయ్య నగర్' అని పేరు పెట్టబడింది. 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు విద్యార్థుల హర్షధ్వానాల మధ్య నెల్లూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఏ. దశరథ రామయ్య ఆయన పతాకాన్ని ఆవిష్కరించారు.

జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ జి. ఎస్.వి.సూర్యయ్య పాఠశాలకు ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరమువుడు ఆహ్వాన సంఘం కార్యదర్

పర్వతనేని వెంకయ్య స్మృతి

విజయవాడ జులై 27 [illegible] స్మాం ఆయన భౌతిక [illegible] ప్రదేశమైన స్వాతంత్ర్యయోధుడు శ్రీపర్వత కాయా [illegible] కియలు జరిగాయి. [illegible] వెంకయ్య నిన్న విజయవాడలోని మోగ [illegible] శ్రీయు [illegible] కాటరాజు మధుసూదనరావు, [illegible] సుంకర సత్యనారాయణ, వి. సూర్యనారాయణ ప్రభృతులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. [illegible] జిల్లాలో మరణించారు.

ఆయన వయస్సు [illegible]0 సంవత్సరాలు. ఆయన జన్మస్థలం వెన్నల్లి.

దక్షిణ మధ్య రైల్వే

పబ్లిక్ నోటీసు

విజయవాడ రైల్వే స్టేషన్‌లో రు. 8637 ఆ లైసెన్సు ఫీజు చెల్లింపుపై వండ్లపాపు ఒకసంవత్సరకాలం కంట్రాక్టు తీసుకునేందుకు దరఖాస్తులు కోరబడు చున్నవి. ఈమొత్తంలో నీరు, విద్యుత్ ఛార్జీ చేర్చబడలేదు. కంట్రాక్టు కాలంలో లైసెన్సుఫీజును మార్చే అవకాశం వుంటుంది. దరఖాస్తులు యీ క్రింది సంతకం దారునికి 9.8.1974 సాయంత్రం 5 గంటలలోపు చేరుకోవాలి.

కంట్రాక్టు నిబంధనలు, యితర షరతులను యీ క్రింది సంతకందారుని నుండి పొందవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్
(కమర్షియల్) విజయవాడ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

చిత్తూరు నందలి పౌల్ట్రీ ఫారమునకు ఈ క్రింది కనబరచిన ఆహార దినుసులు 1.9.74 నుండి 30.11.74 వరకు కావలసియున్నది. కావున సీల్డ్ టెండర్లు 16.8.74 సాయంత్రం 4 గంటలవరకు దాఖలు చేయుకోరబడుచున్నది.

(1) పరిమాణము (2) ఎస్టిమేటులరేటు	ఈ క్రింద నుదహరించబడినది.
(3) కాంట్రాక్టు కాలము	1.9.74 నుండి 30.11.74 వరకు
(4) టెండరు డాక్యుమెంట్లు మరియు షరతులకాపీ ఖరీదు	రూ॥ లు 2.00 తిరుగు జమాదాయ
(5) చెల్లింపవలసిన ఎర్నెస్టు డిపాజిట్టు సొమ్ము	రూ॥ లు 500.00 ఒక సామాగ్రికి రూ॥ లు 1000.00 ఒకటికంటె మించిన సామాగ్రికి
(6) టెండరు డాక్యుమెంట్లు దాఖలు కాలపరిమితి	16.8.74 11 గం॥ ల వరకు
(7) టెండర్లుఅందుకొనుటకు ఆఖరు తేదీ	16.8.74 3 గం॥ ల వరకు

టెండరు ఫారములు ఇతరులకు మార్చ కూడదు. ఫారము పని దినములందు యేనాడైనను 16.8.74 ఉదయము 11 గం॥ ల వరకు పౌల్ట్రీ ఆఫీసు, పౌల్ట్రీ ఫారము చిత్తూరు నుండి పొంద వచ్చును.

ఈ క్రింది సంతకందారు అక్కువ టెండరును అంగీకరించవలసిన బాధ్యత గలవారు మరియు యే వివరములు తెలపకనే యే టెండరునైననూ లేక అన్ని టెండర్లను విరాకరించుటకు అధికారము కలిగియున్నారు.

వివరముల అనుబంధము

వరుస నెంబరు 1	సామాన్లు 2	కావలసిన పరిణామము 3
1.	పామిన్ తవుడు	4 మె ట
2.	మొక్కజొన్న, సజ్జ, జొన్నవగైరా	20 మె ట
3.	ఎండుచేపలు	2 మె ట
4.	డి. అయిల్డు రైస్‌బ్రాన్	2 మె ట
5.	డి. అయిల్డు జి.యస్.కేక్	2 మె ట

పౌల్ట్రీ ఫారము
చిత్తూరు

డా॥ జె పెద్దిరెడ్డి
పౌల్ట్రీ ఆఫీసర్

ఆంధ్రప్రదేశ్, పబ్లిక్ వర్క్సు శాఖ, నిటిపారుదల శాఖ

చిట్ టెండరు నోటీసు

74-75, కాంట్రాక్టుపద్ధతి, లంప్సమ్

వీలుపడిన టెండర్లు I, II మరియు III తరగతులలో / జి ఓ నం. 1677 - పి. డబ్ల్యు. డి. తేదీ 10-7-67 (ప్రకారం) రిజిష్టర్డు కాంట్రాక్టర్ల వద్దనుండియు మరియు ప్రస్తుతానికి కాంట్రాక్టు సంస్థల నుండియు యీ దిగువ కనబరిచిన పనికిగాను నెల్లూరు వర్కిల్, సూపరింటెండింగ్ యింజనీరు (నీటి పారుదలశాఖ) నెల్లూరు వారికి తే 31-8-74 రోజు పాయంకాలం 4 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజున సాయంకాలము గం. 4.30 నిమిషములకు తెరువబడును.

వరుస క్రమము 1	పని పేరు 2	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు 3	టెండరు ధరావతు రుసుము 4	పనిని పూర్తి చేయవలసిన కాలము 5
1.	కడపజిల్లా ఇడ్లేటి తాలూకా ఎర్రగుంపల్లి గ్రామములోని పుదేడు వాగుపై అడ్డముగా క్రొత్త చెడువు నిర్మాణము (కోరవ పని)	రు. 41.20	రు. 3600/- అక్షరములా మూడువేల అడు వందల రూపాయలు మాత్రం	4 నెలలు (నాలుగు నెలలు)

1. టెండరు షెడ్యూలుకుగాను దరఖాస్తులు తీసుకొను ఆఖరు తేదీ 28-8-74 ఆ తేదీకి పైబడి యిచ్చినటువంటి దరఖాస్తులు సాధారణముగా అనుమతింపబడవు. డాక్యుమెంట్ల ఖరీదు దరఖాస్తుతోనే చెల్లింపవలెను.
2. టెండరు డాక్యుమెంట్లు - సూపరింటెండింగ్ యింజనీరువారి కార్యాలయములో తేదీ 24-8-74 నుండి కార్యాలయము పనిచేయు కాలములో పొందవచ్చును. (కార్యాలయము పనిచేయుకాలము ఉదయం 10.30 గంటల నుండి పాయంకాలం 4 గంటల వరకు)
3. ఫీస్ ఇంజనీరు వారి (చిన్న నీటిపనులు) దగ్గర రూ 50,000/- డిపాజిట్ చేసినటువంటి కాంట్రాక్టర్లు మాత్రం యీ పనికిగాను కనుపరిచిన ధరావతులో 2/3 వ వంతు మాత్రం చెల్లించిన చాలును.
4. నెల్లూరు వర్కిల్ - సూపరింటెండింగ్ యింజనీరుగాని పైపనికి వచ్చిన టెండరు గాని లేక మొత్తం టెండర్లుగాని క్రోడీకృతాలకు హక్కులు కలిగియుండును.
5. ఫీస్ ఇంజనీరు (చిన్న నీటిపనులు) వారి దగ్గర రూ 50,000/- డిపాజిట్ చేసినటువంటి కంట్రాక్టర్ల విభాగమునుండి 3/4 భాగం దొస్సునూ యితర కంట్రాక్టర్ల విభాగమునుండి 7/8 భాగం దొస్సునూ తదుపరి ధరావత్తు పట్టుకొనబడును.

(సం.) బి. వి. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నెల్లూరు సర్కిల్, నెల్లూరు.

ఎండుగడ్డి కప్పిన ప్రత్తి పైరు వరుసలు (ఎడమ) : తారుపూసిన పోలిథీన్ గుడ్డకప్పిన జొన్నపైరు వరుసలు (కుడి)

'ఆకుకప్పితే తేమ' నిలిచి వుంటుంది

"ఆకు కప్పడంద్వారా నేలలోఎక్కువ తేమ నిల్వ వుంటుంది. ఇట్లా చేయడం ద్వారా మెట్ట ప్రాంతాలలో పైర్లు బతికి వుండడమేగాక ఎక్కువదిగుబడిని ఇస్తాయి" అన్నది మన దేశంలో విరివి మెట్ట సేద్యపు పరిశోధనా కేంద్రాలవారి అనుభవం. సకాలంలో వర్షాలు పడకపోవడం. పడినా సరిగ్గా పడకపోవడం. దేశంలో నీటిపారుదల ఎక్కువ ఎండ, అధిక ఉష్ణోగ్రత - వంటి కారణాలవలన మెట్ట ప్రాంతాలలో పైర్లు దెబ్బతింటున్నాయి. పరిశోధనద్వారా తెలిసినదేమంటే - నేల తేమలో 60 శాతం అవిరిగా వృథా అవుతూంది. ఈ నష్టాన్ని నివారించడానికి మెట్ట ప్రాంతాల రైతులు పైరు వరుసలమధ్య అంతర కృషి చేస్తుంటారు. కాని, ఇందువలన పాక్షికంగా మాత్రమే లాభం కలుగుతుంది.

అందువలన, విరివి కేంద్రాలలో శాస్త్రజ్ఞులు ప్రయోగాలద్వారా, - పైరు వరుసల మధ్య 'ఆకు కప్పు' ద్వారా 50 శాతం ఎక్కువ తేమ నిలచి వుంటుందని కనుగొన్నారు. ఇట్లా కప్పడానికి ఎండుగడ్డి, దుబ్బు, అల్కతీన్ గుడ్డ వంటి వినియోగపడవచ్చును.

సోలాపూరు (మహారాష్ట్ర) కేంద్రంలో శాస్త్రజ్ఞులు ఇట్లా చేశారు.

సెప్టెంబరు మధ్యలో జొన్నను విత్తారు. పైరు వరుసలమధ్య హెక్టరు 5 టన్నుల చొప్పున ఎండుగడ్డిని వరచి పైరును కోసే దాక అలావుంచివేశారు. అంతరకృషి చేయలేదు. అయినా ఆకుకప్పుడం వలన 50 శాతం కప్పు ద్వారా 17.68 క్వింటాళ్ల ధాన్యం, 61.88 క్వింటాళ్ల పశుగ్రాసం వచ్చాయి.

అంతర కృషి చేయకపోవడంవలన హెక్టరు రు. 30 లు ఖర్చు మిగిలింది. ఈ అదా ఆకుకప్పుకయ్యే ఖర్చులో సగానికి సరిపోయింది.

పైరుకోత తర్వాత ఆకుకప్పులో 60 శాతం అలాగే వుంటాయి కనుక మొదటి పైరుయొక్క ఆకుకప్పుకు మొత్తంలో 40 శాతంమాత్రమే లెక్క పెట్టవలసి వుంటుంది.

ఆకు కప్పుడంవలన మొక్కలు తక్కువ కంకులు పొడవు, బరువు, గింజల బరువు పెరిగాయి హెక్టరు రు. 75 ఖర్చుచేసి ఆకు కప్పినందున నికరంగా హెక్టరు రు. 436 లు లాభం వచ్చింది.

వ్యవసాయరంగం

ఎక్కువ తేమ నిలిచి వుండి, మొక్కల పెరుగుదలకు, అధిక దిగుబడికి దోహదం చేసింది.

సాధారణంగా షోలాపూర్ ప్రాంతపు రైతులు అనుసరించే పొంచాయి మెట్టసేద్యపు పద్ధతికన్న, ఈ ఆకు కప్పుడం వలన 26 శాతం ఎక్కువ ధాన్యం, 15 శాతం ఎక్కువ పశుగ్రాసము లభించాయి పొంచాయి పద్ధతి ననుసరించగా హెక్టరు 13.98 క్వింటాళ్ల జొన్నలు, పశుగ్రాసం. 54.31 క్వింటాళ్లు లభించాయి. అకు

త్వరలో జాతీయ ఫిలిం కార్పొరేషన్

మంత్రి ప్రకటన

మద్రాసు, జులై 28

జాతీయ ఫిలింకార్పొరేషన్‌ను నెలకొల్పాలని భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ ధరమ్‌వీర్ నిన్నా నేడిక్కడ చెప్పాడు.

ఫిలిం రంగంలో వాణిజ్య పరమైన కార్యకలాపాలు విత్తపరమైన అక్కరలతో విరివిగా అభివృద్ధికి తగిన ఆర్థిక నిధులను సమకూర్చేందుకై ఫిలిం కార్పొరేషన్‌ను నెలకొల్పి తలపెట్టినట్లు నిన్నా దక్షిణ భారత ఫిలిం ఉత్పత్తిదారుల వార్షిక సభలో ప్రసంగిస్తూ చెప్పాడు.

ఫిలింల ఎగుమతి, దిగుమతులు ప్రాధమికంగా కార్పొరేషన్ అక్కమైనా, సినీ ఫిలిములతో సహా ఫిలిం పరిశ్రమకు అవసరమైన ముడి వస్తువుల దిగుమతి, పంపిణీ ఆవశ్యకతలనన్నీ, కార్పొరేషన్ జాతీయ తీసుకున్నను నిర్వహిస్తుందనీ అయన చెప్పాడు.

దక్షిణ భారతంలో టి. వి. ఫిలిం ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పేందుకు ప్రభుత్వం అధికార ప్రాధాన్యత యిస్తోందనీ దీని దృష్ట్యా వచ్చే సంవత్సరం మద్రాసు నుండి ఒక టి.వి. కేంద్రం పనిచేస్తుందనీ, యీ ప్రాంతానికి సంబంధించిన మహత్తర మైన సంస్కృతిని ప్రతిబింబించే ప్రధాన కేంద్రంగా అది అభివృద్ధి పొందుతుందనీ అయన చెప్పాడు.

కొత్త పన్నుల విధానం

ఫిలిం పరిశ్రమలో నూతన పన్నుల విధానాన్ని రూపొందించేందుకై కేంద్రం ప్రయత్నిస్తోందని అయన చెప్పాడు.

జాతీయ బహుమతులు యిచ్చే విషయంలో వాణిజ్య ఫిలిములను పరిగణనలోకి తీసుకోలేదనడం సరికాదని, నిన్నా విమర్శకు సమాధానంగా చెప్పాడు

ఫిలిములను ఎంపిక చేసే విధానంలో కొన్ని మార్పులు చేసేం, అని ప్రకటించిన తగిన మార్పులే అని అయన చెప్పాడు.

జౌళియంత్రాల దిగుమతిపై ఆంక్షలు

కేంద్రం పరిశీలన

కలకత్తా, జులై 27

ఎక్కువ ధరగల ప్రత్తి జౌళి యంత్రాల దిగుమతిపై ఆంక్షలు విధించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వాణిజ్య శాఖమంత్రి శ్రీ డి పి ధర్ పార్థాయి నిన్నా నేడిక్కడ తెలియజేశారు.

అదనపు పొదుపుకంటే ప్రత్తి దిగుమతి కలిపివేయాలని కేంద్రం పేర్కొంటుందని అన్నాడు. యితరదేశాల ప్రత్తి పరిశ్రమలు కోసపోతాయని అన్నాడు

భారత అంతర్జాతీయ క్లబ్ ఆధ్వర్యాన విదేశీ వాణిజ్యంపై జరిగిన చర్చలలో వక్తలు ఆయన సమాధానం దేశమూ పై విషయాలను తెలియజేశారు.

జౌళి యంత్రాల దిగుమతిపై ఏ నిబంధనలు ఆంక్షలు విధించనున్నదీ యిప్పుడే అస్పష్టంగా చెప్పలేనని అన్నాడు.

11 మంది పోలీసుల మృతి

అజ్ఞాతనాగాల కాల్పుల్లో

కోహిమా, జులై 28

దిమాపూర్ ప్రాంతంలో గత చివరిమి సమయంలో అజ్ఞాత నాగాలు జరిపిన కాల్పులలో నాగాలాండ్ సాయుధ పోలీసు దళానికి చెందిన 11 మంది పోలీసులు మరణించారని అధికారవర్గాలు నేడిక్కడ తెలియజేశాయి.

నాగాలాండ్ సాయుధ పోలీసులకు చెందిన అయిదవ బెటాలియన్ క్యాంప్‌పై అజ్ఞాత నాగాలు ఆకస్మికంగా ఆటోమాటిక్ ఆయుధాలతో దాడిచేసి, క్యాంప్‌లో వున్న వారందరిని కాల్చి చంపారు.

క్యాంప్‌లోవున్న మందుగుండు సామాగ్రంతటినీ తీసుకొని వెళ్లారు

బాధితులు గ్రామాలకు చెందిన యిద్దరిని అజ్ఞాతనాగాలు చన్న కాల్చివేశారని అధికార వర్గాలు తెలిపాయి.

ఒక పోలీసుపై దాడిచేసి రు. 3500 లను ఎత్తుకొనిపోయారు.

రేడియో

బుధవారం జులై 31
శక 1896 శ్రావణ 9

హైదరాబాద్ - ఎ

405.4 మీ. (740 కిలో హెర్ట్జ్)

6.10 భక్తిరంజని: సంప్రదాయ కీర్తనలు; 7.15 తీ పాట నేర్చుకుందాం: 7.30 సంగీత సుధ; 7.45 లలిత సంగీతం: నిహాల్. అత్మకూరి; 8.20 వి. యస్. పార్థసారథి అయ్యంగార్: గోటువాద్యం; 11.45 ఉన్నత పాఠశాలలకు, విజ్ఞానశాస్త్ర పాఠం 10 వ తరగతికి, విజ్ఞానపేత్తలు: పాండే, రవన; నిహాల్ మహాపాత్రాచార్య; 12.05 సంగీత సుధ. యస్ జి కిట్టప్ప; 1.10 చిత్రసీమ: విశాలి, పరకట్నం, పవిత్ర బంధం, వీరాంజనేయ; 8.10 వి. యస్ పార్థసారథి అయ్యంగార్: గోటువాద్యం; 8.30 మీకు కోరినపాటలు; 10.30 సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలో హెర్ట్జ్)

6.05 భక్తిరంజని: దేశభక్తి గేయం, తరంగం; 7.15 లయవిన్యాసం - కొడపాటి జనమయ్య: డోలు; 11.45 ఉన్నత పాఠశాలకు (హైదరాబాదునుండి రిలే); 12.05 కార్నెట్టుడి వి. శంకరన్; 1.20 చిత్రతరంగిణి: బంగారు తరాజు, వందంటి సంసారం; 2.10 కల్పలత: శ్రోతలుకోరిన పాటలు; 5.30 కార్నెట్టుడి వి. శంకరన్; 6.20 చిత్రతరంగిణి: పుంజమ్మ బొట్టు పెడతా; 8.10 యువవాణి - నృత్య సుందరి నవ్వింది - కథానిక, రచన: భవాని; 8.35 ఈరోజు పార్లమెంటులో; 9.45 రాగం, తానం, పల్లవి: యస్. యన్. బాలసుబ్రహ్మణ్యశర్మ; 10.30 ప్రసార సమాప్తి.



11,116 బహుమతులు.
మొత్తం విలువ
రు 32 50 లక్షలు

31 7 74 ఉదయం 10 గంటలకు
గాంధి మెమోరియల్ హాల్ (ఇంద్రప్రస్థ ఎస్టేట్, న్యూ ఢిల్లీ) వద్ద జరుగుతుంది.

1973 డిసెంబరు నుండి 1974 మార్చి వరకు
రు. 200/- ఈ తక్కువగాని డ్యాలన్స్ గల
ఖాతాలు ఈ డ్రాలో పాల్గొంటాయి
ఒక సంఘం పర్యవేక్షణ క్రింద ఈ డ్రా
జరుగుతుంది.

డ్రా పద్ధతిలో జరిగేటి డ్రా మొదట్లో ప్రకటిస్తాడు.

డ్రా తిలకించేందుకు అందరికీ
స్వాగతం

పరిణామాలు పత్రికల్లో ఆ తర్వాత ప్రకటిస్తాడు.

జాతీయ పొదుపు
మొత్తాల వ్యవస్థ.



నిర్మాత: వి.మధుసూదనరావు B.A., దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు నవయుగ

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రామచంద్రారావు, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 520004 R. No. 1138/57.